కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 23 జనవరి 2026 | 16 పేజీలు



## జార్ఖండ్ సరండ దండకారణ్యంలో..
# భారీ ఎన్‌కౌంటర్..

**15మంది మావోయిస్టుల మృతి.. మృతుల్లో కేంద్ర కమిటీ నేత పతిరాం మాంజీ ..? ఈ నేతపై 5కోట్ల రివార్డు.. భారీగా మందుగుండు సామాగ్రి, ఆధునాతన ఆయుధాలు లభ్యం..**



3లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: మావోయిస్టు పార్టీ నక్సలైట్ల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయం ఆపరేషన్ కగార్‌తో 2024 జనవరి 1న ప్రారంభమైన ఈ ఏరివేత కార్యక్రమం దక్షిణాది రాష్ట్రాలలో చాలా వరకు విజయసాదించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుకున్న 2026, మార్చి 31 సమయం దగ్గర పడుతున్న తరుణంలో కేంద్ర భద్రత, కోబ్రా, సిఆర్‌పిఎఫ్ బలగాలు ఎనిమిది రాష్ట్రాల పరిధిలో దండకారణ్యాలను జల్లెడ పడుతున్నాయి.

## ఇంటిపోరు
# ఇంతింత కాదయా!



### టికెట్ల లెక్కల్లో బిఆర్ఎస్‌కు వర్గాల పరీక్ష

- 20-10 డిమాండ్లతో వ్యాళ్ల-కౌశిక్ వర్గాల పోటీ
- 60కి 60 ప్రతిపాదనతో కోరుకంటి దూకుడు రాజకీయాలు
- సింగరేణి మాజీ జీఎం కల్వలకు మేయర్ టాక్
- అంతర్గత కలహాల్లో రామగుండం మేయర్ పీఠం అనిశ్చితం?

**గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం కార్పొరేషన్ రాజకీయాలు ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కొత్త మలుపులు తిరుగుతున్నాయి. బిఆర్ఎస్‌లో జరుగుతున్న అంతర్గత రాజకీయాలు, నేతల మధ్య వర్గపోరు, టికెట్ల కోసం సాగుతున్న లాబీయింగ్.. ఇవన్నీ కలిసి పార్టీ భవిష్యత్తుపైనే ప్రశ్నలు లేపుతున్నాయి. 60 డివిజన్లతో ఉన్న రామగుండం కార్పొరేషన్‌లో అధికారం సాధించాలంటే గట్టి వ్యూహం అవసరం. కానీ ప్రస్తుతం బిఆర్ఎస్‌లో వ్యూహం కన్నా వర్గాల లెక్కలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.**

2 లో

## ఎన్నికల విధులు పకడ్బందీగా
# నిర్వహించాలి

- కమిషన్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి
- ఎన్నికల విధులలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దు
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎన్నికల విధులు ప్రతి ఒక్కరూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా ఐ డి ఓ సి మీటింగ్ హాల్ లో గురువారం నిర్వహించిన మున్సిపల్ మున్సిపల్ ఆర్వోలు, ఏఆర్‌ఓలకు నిర్వహించినఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఇందులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.

2 లో



## మున్సిపల్ ఎన్నికల్లో
# గులాబీ జెండా ఎగరడం ఖాయం

2లో

- అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉంది
- కాంగ్రెస్ మాటలే మిగిలాయి
- ప్రతి ఇంటికి బీఆర్ఎస్ అభివృద్ధి..
- ప్రతి గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు
- నేత కార్మికులకు అండగా నిలిచింది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- సిరిసిల్ల మున్సిపల్ వార్డు ఇంచార్జీలతో కేటీఆర్ సమావేశం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గులాబీ జెండానే ఎగరబోతుందని మెజారిటీ వార్డులను గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్, సిరిసిల్లలో గురువారం మున్సిపల్ ఎన్నికలపై వార్డు ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు.

## సమ్మక్క జాతర మాటున
# జోరుగా గుడుంబా తయారు

- లారీల కొద్దీ బెల్లం నిల్వాలు..
- నిఘా కరువైన ఎక్సైజ్ అధికారులు

మంథని ప్రభాతవార్త ; మేడారం సమ్మక్క జాతర వచ్చిందంటే గుడుంబా తయారు దారులకు పంట పండినట్టు అవుతుంది. మేడారం జాతరకు వెళ్లే వేలాది వాహనాల్లో లక్షలాది మంది భక్తులు మంథని మీదుగానే జాతరకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ జాతరకు ఎక్కువ సంఖ్యలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు వెళుతూ ఉంటారు. ప్రతిరోజు వందలాది వాహనాలు గోదావరిఖని నుండి మొదలుకొని మంథని మీదుగా అడవి సోమన్ పల్లి వరకు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆగి భక్తులు సేద తీర్చుకుంటున్నారు. వారికి అనుగుణంగా గుడుంబా సేవించే వారి కోసం గుడుంబా తయారు దారులు ప్యాకెట్ల రూపంలో వారికి అందిస్తూ జేబులు నింపుకుంటున్నారు.



2 లో

# టికెట్ల లెక్కల్లో బిఆర్ఎస్‌కు వర్గాల పరీక్ష

**20-10 డిమాండ్లతో వ్యాళ్ల-కౌశిక్ వర్గాల పోటీ**

**60కి 60 ప్రతిపాదనతో కోరుకంటి దూకుడు రాజకీయాలు**

**సింగరేణి మాజీ జీఎం కల్వాలకు మేయర్ టాక్**

**అంతర్గత కలహాల్లో రామగుండం మేయర్ పీఠం అనిశ్చితం?**

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం కార్పొరేషన్ రాజకీయాలు ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కొత్త మలుపులు తిరుగుతున్నాయి. బిఆర్ఎస్‌లో జరుగుతున్న అంతర్గత రాజకీయాలు, నేతల మధ్య వర్గపోరు, టికెట్ల కోసం సాగుతున్న లాబీయింగ్.. ఇవన్నీ కలిసి పార్టీ భవిష్యత్తుపైనే ప్రశ్నలు లేపుతున్నాయి. 60 డివిజన్లతో ఉన్న రామగుండం కార్పొరేషన్‌లో అధికారం సాధించాలంటే గట్టి వ్యూహం అవసరం. కానీ ప్రస్తుతం బిఆర్ఎస్‌లో వ్యూహం కన్నా వర్గాల లెక్కలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**టికెట్ల లెక్కలే రాజకీయానికి కేంద్ర బిందువు**

రామగుండం కార్పొరేషన్‌లో 60 డివిజన్లు ఉండటంతో టికెట్ల పంపకం బిఆర్ఎస్‌కు అత్యంత కీలకంగా మారింది. ఒక్కో డివిజన్‌లో గెలుపు అవకాశాలు, సామాజిక సమీకరణలు, అభ్యర్థుల బలాబలాలు పక్కనపెడితే.. ప్రస్తుతం పార్టీలో మాత్రం ఎవరి వాటా ఎంత? అన్న చర్చే హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలో కీలకంగా భావిస్తున్న మూడు వర్గాలు తమ డిమాండ్లను నేరుగా పార్టీ అధిష్టానానికి, ముఖ్యంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చేరవేస్తున్నాయి. ఈ క్రమంలో టికెట్ల పంపకం రాజకీయ చర్చకే కాకుండా వర్గపోరుకు వేదికగా మారుతోంది.

**వ్యాళ్ల వర్గం: 20 డివిజన్లపై పట్టుదల**

మొదటి వర్గంగా వ్యాళ్ల వర్గం ముందుకొస్తోంది. రామగుండంలో తమకు బలమైన కేడర్, గత అనుభవం, రాజకీయ పట్టున్నాయని చెబుతూ కనీసం 20 డివిజన్ టికెట్లు తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తోంది. గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డాం.. స్థానికంగా మా మాటకు విలువ ఉంది.. గెలిచే అభ్యర్థులు మా వద్దే ఉన్నారు" అన్నదే ఈ వర్గం ప్రధాన వాదన. టికెట్లు తగ్గిస్తే కేడర్‌లో అసంతృప్తి పెరుగుతుందన్న హెచ్చరికలు కూడా ఈ వర్గం నుంచి వినిపిస్తున్నాయి.

**కౌశిక్ వర్గం: 10 టికెట్లతో సరిపెట్టుకుంటామంటూనే..**

మరోవైపు కౌశిక్ వర్గం కొంచెం మృదువుగా కనిపించినా, వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తమకు 10 డివిజన్ల టికెట్లు ఇస్తే చాలని చెబుతున్నా, ఆ 10 డివిజన్లు కూడా కీలకమైన ప్రాంతాల్లోనే కావాలని కోరుతోంది. "సంఖ్య కన్నా నాణ్యత ముఖ్యం" అన్న నినాదంతో, గెలిచే అవకాశాలున్న డివిజన్లను తమ వర్గానికి కేటాయించాలని వినతులు పెడుతోంది. ఈ వర్గం కూడా నేరుగా కేటీఆర్‌ను కలిసి తమ బలాన్ని వివరించినట్లు సమాచారం.

**కోరుకంటి వర్గం: 60కి 60 డిమాండ్‌తో దూకుడు**

ఈ రెండు వర్గాలకంటే పూర్తిగా భిన్నంగా కోరుకంటి వర్గం వ్యవహరిస్తోంది. "60 డివిజన్లకు 60 టికెట్లు కావాలి.. మేయర్ పీఠం తప్పకుండా తీసుకొస్తా" అంటూ ఈ వర్గం ధీమాగా డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్ వెనుక తమ సామాజిక వర్గ ప్రభావం, స్థానికంగా ఉన్న నెట్‌వర్క్, ఆర్థిక వనరుల బలం ప్రధాన కారణాలుగా చెబుతోంది. పార్టీకి మేయర్ పీఠమే లక్ష్యమైతే, తమ మాట వినాల్సిందే అన్న రీతిలో కోరుకంటి వర్గం రాజకీయ ఒత్తిడి తెస్తోంది.

**ఒకే పార్టీ.. మూడు దారులు**

ఇలా మూడు వర్గాల డిమాండ్లు చూస్తే, బిఆర్ఎస్ ఒకే పార్టీ అయినా రామగుండంలో మాత్రం మూడు పార్టీల మాదిరిగా మారిందన్న అభిప్రాయం బలపడుతోంది. కార్యకర్తల నుంచి సీనియర్ నేతల వరకూ ఇదే చర్చ జరుగుతోంది. టికెట్ల పంపకం సమయంలో ఏ వర్గాన్ని సంతృప్తిపరిచినా, మరో వర్గం అసంతృప్తితో బయటపడే పరిస్థితి కనిపిస్తోంది. ఈ అంతర్గత పోరు బహిర్గతమైతే, ఎన్నికల సమయంలో అది పార్టీకి నష్టంగా మారే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**కేటీఆర్ ముందున్న కఠిన నిర్ణయాలు**

ఈ మొత్తం వ్యవహారంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాత్ర అత్యంత కీలకం. రామగుండం కార్పొరేషన్ లాంటి కీలక పట్టణంలో పార్టీ భవిష్యత్తు ఆయన తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంది. గెలుపు అవకాశాలున్న అభ్యర్థులకే టికెట్లు ఇవ్వాలా? వర్గాల మధ్య సమతుల్యత పాటిస్తూ టికెట్లు పంచాలా? లేక పార్టీ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వాలా? ఏ నిర్ణయం తీసుకున్నా అది రాజకీయంగా సున్నితమైనదే. ఒక వర్గాన్ని పూర్తిగా పక్కనపెడితే తిరుగుబాటు స్వరాలు వినిపించే ప్రమాదం ఉంది.

**ప్రత్యర్థులకు లాభమా?**

బిఆర్ఎస్‌లోని ఈ అంతర్గత కలహాలు ప్రత్యర్థి పార్టీలకు ఊరటనిచ్చే అంశంగా మారుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, ఇతర పార్టీలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు సమాచారం. బిఆర్ఎస్‌లో టికెట్ల గందరగోళం పెరిగితే, అసంతృప్త నేతలు బయటకు రావచ్చు.. అదే మా అవకాశంగా మారుతుంది" అన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. మేయర్ పీఠమే అసలు లక్ష్యం రామగుండం కార్పొరేషన్‌లో మేయర్ పీఠం దక్కితే రాజకీయంగా అది పెద్ద విజయంగా భావించబడుతుంది. అందుకే ప్రతి వర్గం మేయర్ పీఠాన్ని ముందుంచే తమ డిమాండ్లు పెడుతోంది. కానీ వర్గాల మధ్య సమన్వయం లేకుండా, కేవలం సంఖ్యల లెక్కలతో ముందుకెళితే ఆ పీఠమే చేజారే ప్రమాదం ఉందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**రామగుండం పీఠం దక్కేనా?**

ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్‌కు రామగుండం పీఠం దక్కాలంటే మూడు అంశాలు తప్పనిసరి: వర్గాల మధ్య ఐక్య తగెలుపు అవకాశాలపై స్పష్టమైన అంచనా కఠినమైన కానీ సమతుల్య నిర్ణయాలు ఇవి లేకపోతే టికెట్ల లెక్కల్లో మునిగి, అధికారం చేజార్చుకునే ప్రమాదం కూడా లేదని చెప్పలేం. మొత్తానికి.. బిఆర్ఎస్‌లో సాగుతున్న ఈ మూడు ముక్కలాటలు రామగుండం రాజకీయాలను మరింత ఉత్కంఠభరితంగా మారుస్తున్నాయి. టికెట్ల పంపకం ఎప్పుడు? ఎవరి మాట నెగ్గుతుంది? మేయర్ పీఠం ఎవరి చేతికి వెళ్తుంది? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రామగుండం కార్పొరేషన్ రాజకీయాల్లో అసలు ఆట ఇప్పుడే మొదలైంది.. చివరికి గెలిచేది వ్యూహమా? వర్గపోరా? అన్నది కాలమే నిర్ణయించాలి.

# సమ్మక్క జాతర మాటున జోరుగా గుడుంబా తయారు

**లారీల కొద్దీ బెల్లం నిల్వలు.. నిఘా కరువైన ఎక్సైజ్ అధికారులు**

మంథని ప్రభాతవార్త ; మేడారం సమ్మక్క జాతర వచ్చిందంటే గుడుంబా తయారు దారులకు పంట పండినట్టు అవుతుంది. మేడారం జాతరకు వెళ్లే వేలాది వాహనాల్లో లక్షలాది మంది భక్తులు మంథని మీదుగానే జాతరకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ జాతరకు ఎక్కువ సంఖ్యలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు వెళుతూ ఉంటారు. ప్రతిరోజు వందలాది వాహనాలు గోదావరిఖని నుండి మొదలుకొని మంథని మీదుగా అడవి సోమన్ పల్లి వరకు ఎక్కడ వడితే అక్కడ వాహనాలు ఆగి భక్తులు సేద తీర్చుకుంటున్నారు. వారికి అనుగుణంగా గుడుంబా సేవించే వారి కోసం గుడుంబా తయారు దారులు ప్యాకెట్ల రూపంలో వారికి అందిస్తూ జేబులు నింపుకుంటున్నారు. మేడారం జాతరకు వెళ్లడానికి ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు మార్గం లోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న గ్రామాలకు అనుసంధానంగా గుడుంబా బట్టీలను రహస్యంగా ఏర్పాటు చేసి విచ్చలవిడిగా గుడుంబాను తయారు చేస్తున్నారు. ఈ గుడుంబా సేవించిన వారు జాతరకు వెళ్లే సమయంలో ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. అదేవిధంగా గుడుంబా తయారీకి బెల్లం తప్పనిసరి కావడంతో ప్రస్తుతం మేడారం సమ్మక్క జాతరకు వెళ్లేవారు తప్పనిసరిగా మొక్కుల ప్రకారం బెల్లాన్ని సమర్పించుకుంటారు. భక్తుల సెంటిమెంట్ గా ఉన్న బెల్లాన్ని అడ్డుగా పెట్టుకొని గుడుంబా విక్రయాలకు అవసరమయ్యే బెల్లాన్ని లారీల కొద్దీ దిగుమతి చేసుకొని నిలువలు పెట్టుకుంటున్నారు. సంబంధిత అధికారుల సైతం గుడుంబా తయారీకి బెల్లాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిసిన వారు పట్టించుకోవడం లేదు. దీనిని ఆసరాగా చేసుకుని కుటుంబ తయారీ దారులు విచ్చలవిడిగా గుడుంబా ను తయారు చేస్తున్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామం నుండి మొదలుకొని అడవి సోమనపల్లి వరకు ప్రధాన రోడ్డు వైపు ఆనుకుని ఉన్న పలు గ్రామాల్లో గుడుంబాను తయారు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుడుంబా తయారీ దారులను అరికట్టడం తో పాటు గుడుంబా పొాకెట్లను మేడారం జాతరకు వెళ్లే భక్తులకు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో గుడుంబా సేవించి వాహనాలు నడిపే వారికి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**సిరిసిల్ల అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉంది**

**కాంగ్రెస్ మాటలే మిగిలాయి**

**ప్రతి ఇంటికి బీఆర్ఎస్ అభివృద్ధి..**

**ప్రతి గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు**

**నేత కార్మికులకు అండగా నిలిచింది బిఆర్ ఎస్ ప్రభుత్వమే**

**సిరిసిల్ల మున్సిపల్ వార్డు ఇంచార్జీలతో**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గులాబీ జెండానే ఎగరబోతుందని మెజారిటీ వార్డులను గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్, సిరిసిల్లలో గురువారం మున్సిపల్ ఎన్నికలపై వార్డు ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. మన పని మనమే చెప్పుకోవాలి.. వేరే ఎవరు చెప్పరు" అని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు ఉండవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని పేర్కొంటూ, సిరిసిల్ల మున్సిపాలిటీ గెలవడమే కాదు - అన్ని వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకోవాల్సిందే అని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, ఈ అంశం సిరిసిల్ల ప్రజలు, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. జిల్లాలను ఎత్తివేయడానికి సిద్ధమైన ప్రభుత్వం సెస్‌ను కూడా ఎత్తివేయడంలో ఆశ్చర్యం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనను తుగ్లక్ తరహా నిర్ణయాల పాలనగా అభివర్ణించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ షాక్‌లో ఉందని, అందుకే కార్పొరేషన్ ఎన్నికలు పెట్టడానికి భయపడుతోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 40 శాతం పైగా సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేళ్ల మీద లెక్కపెట్టే స్థానాలను కూడా గెలవలేదన్నారు. సిరిసిల్ల పట్టణం గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉందని, బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత మున్సిపాలిటీపై పూర్తి ఆధిపత్యం సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సింగిల్ డిజిట్ కూడా దాటలేని పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ చేసింది ప్రతి ఇంటికి చెప్పాలి.. కాంగ్రెస్ బాకీ కార్డు ప్రతి గడపకు తీసుకెళ్లాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో, వృద్ధులు, మహిళలు, రైతులు, నేతన్నలు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బాకీ పెట్టిందో ప్రజలకు వివరించాలని సూచించారు. సంక్రాంతి దాటినా రైతు బంధు రాలేదని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు కూడా దిక్కు లేని పరిస్థితి ఉందని విమర్శించారు. నేతన్నలకు నిజమైన అండగా నిలిచింది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను నేరుగా తానే పర్యవేక్షిస్తానని ప్రకటించిన కేటీఆర్, ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ ఫీవర్ పట్టుకుందని, సిరిసిల్ల ప్రజలంతా గులాబీ జెండా వైపే ఉన్నారని స్పష్టం చేశారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, ప్రతి వార్డు ఇంచార్జి ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లాలని, అభివృద్ధిని వివరించి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**కమిషన్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి**

**ఎన్నికల విధులలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దు**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎన్నికల విధులు ప్రతి ఒక్కరూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా ఐ డి ఓ సి మీటింగ్ హాల్ లో గురువారం నిర్వహించిన మున్సిపల్ మున్సిపల్ ఆర్వోలు, ఏఆర్ఓలకు నిర్వహించినఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఇందులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఆర్వో, ఏఆర్వో లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయి లో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత ఆర్వో, ఏఆర్వో పైన ఉందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పి ఓ డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహణ, చైర్మన్, వైస్ చైర్మన్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్వో, ఏఆర్వో ల కార్యాచరణ, విధులు, బాధ్యత లు తీసుకోవలిసిన జాగ్రత్త లను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయం చేసుకొని అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్స్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# జార్ఖండ్ సరండ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్

-15మంది మావోయిస్టుల మృతి..
-మృతుల్లో కేంద్ర కమిటీ నేత పతిరాం మాంజీ ..?
-ఈ నేతపై 5కోట్ల రివార్డు..
-భారీగా మందుగుండు సామాగ్రి, ఆధునాతన ఆయుదాలు లభ్యం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీ నక్సలైట్ల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయం ఆపరేషన్ కగార్‌తో





2024 జనవరి 1న ప్రారంభమైన ఈ ఏరివేత కార్యక్రమం దక్షిణాది రాష్ట్రాలలో చాలా వరకు విజయసాదించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుకున్న 2026, మార్చి 31 సమయం దగ్గర పడుతున్న తరుణంలో కేంద్ర భద్రత, కోబ్రా, సిఆర్‌పిఎఫ్ బలగాలు ఎనిమిది రాష్ట్రాల పరిధిలో దండకారణ్యాలను జల్లెడ పడుతున్నాయి. ఈ దిశలో భాగంగానే గురువారం తెల్లవారుజామున జార్ఖండ్ రాష్ట్రం పశ్చిమ సింగ్‌బూమ్ జిల్లాలోని సరండ దండకారణ్య ప్రాంతంలో భద్రత బలగాలు ఆపరేషన్ సెర్చ్ నిర్వహిస్తుండగా, మావోయిస్టు బలగాలు తారాస పడడంతో ఇరువర్గాల మధ్య మూడు గంటల పాటు హోరాహోరి ఎదురుకాల్పులు జరిగినట్లు ఈ కాల్పుల్లో 15మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఆపరేషన్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ మైకేల్ రాజ్ మీడియాకు వెల్లడించారు. మృతుల్లో జార్ఖండ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పతిరాం మాంజీ అలియాస్ తుఫాన్ దాదా మృతుల్లో ఉన్నట్లు, ఆయనపై 5కోట్ల రివార్డు ఉన్నట్లు ఇప్పటికే ప్రకటించడం, ఆయనతో పాటు మరో అగ్రనేత మిసిర్‌బేస్రాతో పాటు విశ్వనాథ్, దేవ్‌జీ మరికొందరు నక్సల్స్ ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఎన్‌కౌంటర్ సింగ్‌భూమ్ జిల్లా కిర్‌బూర్ చోటానాగ్రా పోలీస్ స్టేషన్ పరిదిలోని కుమ్డి అటవి ప్రాంతంలో గత నాలుగు రోజులుగా మావోయిస్టు బలగాలు సంచరిస్తున్నట్లు అక్కడి పోలీస్ యంత్రాంగానికి పక్క సమాచారం అందడం వల్లనే గత రెండు రోజులుగా అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీస్ అదికారులు వెల్లడించారు. మావోయిస్టులు జరిపిన కాల్పులకు భద్రత బలగాలు దీటుగా ఎదురుకాల్పులు మూడు గంటల పాటు కొనసాగినట్లు ఐసి మైకేల్ రాజ్ వెల్లడించారు. ఈ కాల్పుల్లో గురువారం సాయంత్రం వరకు మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలు లభించినట్లు తెలిసింది. ఘటనస్థలంలో ఆధునాతనమైన ఆయు దాలు, కిట్ బ్యాగులు, మందుగుండు సామాగ్రి, పెద్ద మొత్తంలో లభించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు ఆగిపోయినప్పటికి సోదాలు చేయడం ఆపివేసారని శుక్రవారం ఉదయం సోదాలు జరిపితే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మృతి చెందిన వారిలో ఎక్కువ శాతం అగ్రనేతలే ఉంటారని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్ సంబంధించి మరో రోజు గడిస్తేగానీ, పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది.

## దొంగతనం కేసులో నిందితుల రిమాండ్

-దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు
-50 గ్రాముల గంజాయి, 11 గ్రాముల బంగారం,
160 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం
-వివరాలు వెల్లడించిన వేములవాడ
అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫీస్ పోలీస్ రుత్విక్ సాయి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల మరియు ఫాజుల్ నగర్ గ్రామంలో గత శనివారము రాత్రి జరిగిన దొంగతనంలో నిందితులను పట్టుకొని రిమాండ్కు పంపినట్టు వేములవాడ ఏ ఎస్ పి రిత్విక్ సాయి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ శనివారం రాత్రి వట్టెంల కు చెందిన ఎగుర్ల హరిణి మరియు ఫాజుల్ నగర్ కి చెందిన ఏడుమ్యాకల లాస్య శ్రీ మరియు చిన్న లచ్చయ్య ఇంటికి తాళం వేసి వున్న ఈ 3 ఇళ్లలో దొంగతనం జరుగగా మరియు అదేవిధంగా వేములవాడ సాయినగర్, ఇస్లాం నగర్ లో కూడా తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనం జరుగగా పోలీస్ వారు కేసు నమోదు చేసి ఆధారాలు సేకరించి వేగంగా నిందితులను పట్టుకొని ఈ రోజు రిమాండ్ కి పంపటం జరిగింది అని, ఇద్దరు నిందితులు అయిన ఆడెపు రవికుమార్ చోర్ రవి తండ్రి శ్రీనివాస్, వయసు 25 సంవత్సరాలు, కులం పద్మశాలి, బివై నగర్ సిరిసిల్ల మరియు ఎనుగందుల పవన్ చందు తండ్రి రమేష్, 25 సంవత్సరాలు, కులం పద్మశాలి, గుల్లపేట జగిత్యాల జిల్లా ప్రస్తుతం వేములవాడకి చెందిన ఇద్దరు నిందితుల వద్ద నుండి దొంగలించబడిన బంగారం, వెండి వస్తువులను మరియు గంజాయి కూడా స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ కేసు లో సిరిసిల్ల కి చెందిన వంశీ కృష్ణ పరారీ లో ఉన్నాడు. నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబరచిన తిరుపతి సతీష్ కానిస్టేబుల్లను ఏ ఎస్పీ గారు అభినందించారు. ఏ ఎస్పీ వెంట సీ ఐ శ్రీనివాస్ ఎస్ ఐ వెంకట్రాజం వున్నారు.

## పత్రికలపై బురద జల్లడం సరికాదు

మంగపేట జనవరి 22, ప్రభాతవార్త.

తప్పుడు పనులకు పాల్పాడే వారి విషయంపై వార్తలు ప్రచురిస్తే పాత్రికేయులకై, పత్రికా యాజమాన్యంపై బురద జల్లడం సరికాదని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడు మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఆనారోగ్య బారిన పడి చికిత్స పొందుతూ పారిశుద్ధ్య కార్మికుడి మృతిచెందిన ఘటన నిజామాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గాజుల గంగయ్య (52) అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య మల్లవ్వ, కొడుకులు రాజు, రాకేష్ ఉన్నారు. కాగా గంగయ్య గత నెల రోజుల క్రితం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తూ ఉన్నట్టుండి ఆకస్మికంగా ఆనారోగ్య బారినపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు సిరిసిల్ల ఏరియా దవాఖనకు తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం అందించాలని సూచించగా కరీంనగర్‌లోని ఓ దవాఖనకు తరలించారు. కాగా పేదరిక కుటుంబం కావడం వైద్యం చేయించేందుకు చేతిలో చిల్లగవ్వ లేకపోవడంతో కుటుంబ సభ్యులు దాతల సాయం కోసం వేడుకున్నారు. గ్రామస్తులు, పరిసర గ్రామ ప్రజలు తమకు తోచిన విధంగా సాయం చేసి వైద్య ఖర్చుల కోసం అందించారు. వెంటనే వైద్యులు చికిత్స చేయగా అప్పటికి పరిస్థితి విషమించిందని వైద్యులు తెల్చిచెప్పడంతో కుటుంబ సభ్యులు చేసేదేమి లేక సిరిసిల్ల ఏరియాకు తరలించారు. కాగా గురువారం సాయంత్రం వేళలో గంగయ్య మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామసర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు, వార్డు సభ్యుడు కవ్వంపల్లి గోవర్ధన్, గ్రామస్తులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో నెల రోజుల క్రితం బట్టు భూదవ్వ అనే పారిశుద్ధ్య కార్మికురాలు సైతం గంగయ్యకు వచ్చినటువంటి ఒకే రకమైన వ్యాధితో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు ఒకే రకమైన వ్యాధితో మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మండలములోని పలు గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర నాయకులు

మంగపేట జనవరి22, ప్రభాతవార్త.

మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంజా సూర్య పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మండలంలోని తిమ్మంపేట గ్రామములో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య తండ్రి దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విదంగా కొత్త మల్లూరు గ్రామానికి చెందిన చిరుకూరి నరేష్ మరణించగా వారి దశడిన కర్మలకు హాజరై శ్రాబ్దాంజలి ఘటించారు. నీలాద్రిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి కార్యకర్త సామా లక్ష్మి మరణించగా మృత దేహానికి నివాళులార్పించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన రవి గుప్త తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరయ్యి కుటుంబాన్ని పరామర్శించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన లొట్టి నాగయ్య, బొంబోతుల సమ్మక్క మరణించగా వారి కుటంబాలని పరామర్శించారు. కార్యక్రమములో మండల అధ్యక్షులు జయరామ్ రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుల అరెస్ట్

– వివరాలను వెల్లడించిన ఎఏస్పీ రుత్విక్ సాయి

వేములవాడ, ప్రభాతవార్త:



హత్య కేసులో 4 నిందితులను అరెస్ట్ చేసినట్లు వేములవాడ ఎఏస్పీ రుత్విక్ సాయి తెలిపారు. ఈ నెల 13న కోలకాని సతీష్ అనే వ్యక్తి తీవ్ర గాయాలతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ సంబంధ అనుమానాల నేపథ్యంలో పక్కా పథకం ప్రకారం ఉమ్మరెడ్డి విష్ణు, ఉమ్మరెడ్డి కృష్ణ, పెంట సుదర్శన్, మ్యాకల వేణు సతీష్‌ను దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తెలిందని తెలిపారు. ఈ మేరకు గురువారం వీరిని అరెస్ట్ చేసి వివరాలను వెల్లడించారు. వీరు నలుగురు సతీష్‌ను కర్రలు, ప్లాస్టిక్ పైపుతో తీవ్రంగా కొట్టి గాయపరిచారని, అనంతరం ప్రమాదం జరిగినట్లు నటిస్తూ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఈ క్రమంలో సతీష్ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. నిందితులు ఘటన అనంతరం పరారయ్యారని తెలిపారు. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, విశేష దర్యాప్తు ద్వారా వారి కదలికలను గుర్తించి వేములవాడలోని సాయి రక్షా దాబా సమీపంలో వీరిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

## ఇళ్లు నిర్మించుకునే వారిని మోసం చేస్తున్న కేటుగాళ్ల అరెస్ట్ ..

ప్రభాతవార్త కోనారావుపేట



ఇళ్లు నిర్మించుకునేవారికి ఇటుక, బేస్మెంట్ రాయి సరఫరా చేస్తామని చెప్పి మోసం చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కుపంపినట్లు వేములవాడ ఏఎస్పీ రిత్విక్ సాయి తెలిపారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసినసమావేశంలో వివరాలు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన శివరాత్రి సదయ్య. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన గాదాసు రాజయ్య అనే వ్యక్తులు చుట్టు పక్కల గ్రామాల్లో తిరుగుతూ కొత్త ఇంటి నిర్మాణం చేసుకుంటున్న వారి, మేస్త్రి వివరాలు తెలుసుకుని వారి వద్దకు వెళ్లి తాము ఇటుక, బేస్మెంట్ రాయి సరఫరా చేస్తామని చెప్పి నమ్మించి. తాము ఇటుక, బేస్మెంట్ రాయి సరఫరా చేస్తామని చెప్పి నమ్మించిబండ్లువచ్చాయని వారి వద్దనుంచి డబ్బులు తీసుకుని పారిపోతారు. ఇలా వీరిద్దరు కలిసి కోనరావుపేట, చందుర్తి. కథలాపూర్ మండలాల్లో ఐదుగురు వ్యక్తుల నుంచి డబ్బులు తీసుకున్నారని తెలిపారు. బాధితులైన పెద్దపల్లి స్వామి (కొండాపూర్, కోనరావుపేట మండలం), చిద్రవేణి ప్రభాకర్ (పల్లిమక్త. కోనరావుపేట మండలం), గన్నారపు పద్మ (నిమ్మపల్లి. కోనరావుపేట మండలం) గాలిపెల్లి లస్మవ్వ (తిమ్మాపూర్. చందుర్తి మండలం), మ్యాదరి వనిత (సిరికొండ, కథలాపూర్ మండలం)ల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిజామబాద్ కమాన్ వద్ద వాహనంపై వెళుతున్న వారిని గురువారం పట్టుకుని వారి వద్దనుంచి రూ. 14 వేల నగదు, ద్విచక్రవాహనం. రెండు సెల్ఫోన్ లను స్వాదీనం చేసుకున్నామన్నారు. ఇద్దరిని రిమాండ్కు తరలించినట్లు వివరించారు. కేసు విచారణలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లు కస్తూరి విశాల్ రాజు. బి. నాగరాజులను అభినందించారు. ఆయన వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు. ఎస్సై ప్రశాంతరెడ్డి

# రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించాలి

**-ఎస్సై దీకొండ రమేష్**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో వారసంత నందు అరైవ్ ఆలైవ్ ఎవరీ ట్రిప్పు ఎవరీ టైం రోడ్డు భద్రతా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి, రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయరాదని, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ గా వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తాయని, ట్రాఫిక్‌కి సంబంధించిన నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డుకు అడ్డంగా అటు ఇటు కాకుండా పార్కింగ్ ఏరియాలో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని, ఎప్పుడైనా రోడ్డు ప్రమాదం జరుగుతే డయల్ 112 కాల్ చేసి రోడ్డు ప్రమాదం సంబంధించిన సమాచారం ఇవ్వాలి, సిగ్నల్ జంప్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు వీలందనైనంత త్వరగా తరలించాలి అని సూచించారు దుకాణం దారులతో గ్రామస్తులతో రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనలు గూర్చి ప్రతిజ్ఞ చేయించినారు అలాగే రోడ్డు భద్రత కు సంబంధించిన పోస్టర్లను ను గ్రామస్తులకు అందించారు ఈ కార్యక్రమంలో కూరగాయల, పండ్ల దుకాణదారులు, విక్రేతలు, ఆటో డ్రైవర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్అండ్ఆర్ కాలనీలో విద్యుత్ అధికారుల పర్యటన

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీ (లక్ష్మీ ్మ నగర్) ప్లాట్లలో గురువారం టిజిఎన్‌పిడిసిఎల్ విద్యుత్ అధికారులు పర్యటించారు. ఇటీవల జరిగిన సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు కలిసి ఈ ప్లాట్ల అభివద్ధిపై కలెక్టర్ కోయ శ్రీహర్షకు విన్నవించారు. దీంతో ఇటీవల జిల్లా కలెక్టర్ కాలనీలో పర్యటించి, ఈ నెల 21న బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులతో కలిసి లక్ష్మీ్మ నగర్ అభివద్ధిపై కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుదీకరణ, డ్రైనేజీ, సిసి రోడ్ల, తాగునీటి సమస్యలపై విస్తతంగా చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగర్‌లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని విన్నవించగా, మంథని డివిజన్



డీఈ వేగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకటనారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డిలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. సింగరేణి ఇచ్చిన 650 ఇంటి స్థలాల్లో విద్యుత్ లేదని నిర్ధయించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, లైన్ మెన్ బంగారు శివకుమార్, వార్డు సభ్యుడు పుణ్ణం మణితేజ, సూత్రం శ్రీధర్, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, బొగే సతీష్, తన్నీరు ప్రదీప్, రామ్మిళ్ళ కుమార్, నామిని మల్లయ్య, బండారి లక్షి ్మ, బండారి రామక్క, బొజ్జపల్లి శ్రీసాయి తో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు

## మదర్ థెరిస్సాలో మూడ రోజుల
# వర్క్‌షాప్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



టాస్క్ ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ ఎస్సెన్సీయల్ ఇన్ పైథాన్ అనే అంశంపై పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 3 రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ రత్న ప్రియా మాట్లాడారు. కళాశాలలో ప్రోగ్రామ్మింగ్ ఎస్సెన్సీయల్ ఇన్ పైథాన్‌కి సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు, మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎ.నవత, ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, వంశీ, రమ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భూక్య రవి నాయక్

బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 22.

సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు భూక్య రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ వెంకన్న నాయక్ నేతృత్వంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ ఆధ్వర్యంలో పని చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం భూక్య రవి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన జాతికోసం చేస్తున్న అలుపెరుగని పోరాటాలు, జాతి కోసం, జాతి శ్రేయస్సు కోసం, నా వంతు కృషి చేస్తానని, అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను మనకు రావలసిన హక్కుల కోసం పాటుపడతానని నాకు ఇచ్చిన అవకాశాన్ని తూచా తప్పకుండా నిర్వర్తిస్తానని నాకు బాధ్యతనిచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి, జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు

# అంగన్వాడీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ టీం గురువారం జకజగిత్యాల జిల్లా డిమ్యాల మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పరిసరాల పరిశుభ్రత, వంటశాల పరిస్థితి, స్టోర్‌రూమ్, టాయిలెట్లు, ఉపయోగిస్తున్న కూరగాయలు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. అలాగే పిల్లలకు అందిస్తున్న పోషకాహారం నాణ్యత, బరువు–ఎత్తు నమోదు, ఆటపాటల నిర్వహణ వంటి అంశాలపై అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాల్సిన అవసరంపై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలతో నేరుగా ఇంటరాక్ట్ అవుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ టీం సభ్యులు వచన్ కుమార్, చందన, అపర్ణ, సరిత, జగిత్యాల ఇన్‌చార్జి డీడబ్ల్యూ రాజ్‌కుమార్, సిడిపిఓ వీరలక్షి ్మ, సూపర్వైజర్లు సుధారాణి, ఉమ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరియల్ ఆఫీసర్ మహేష్, మండల విద్యాధికారి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ హరీష్, సురేష్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లావణ్యతో పాటు ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు.

## అరగుండాల చెక్ డ్యామ్ మెయిన్ కెనాల్ పనులు పూర్తి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన రైతులు

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం చిత్రవేణి గూడెం గ్రామ రైతులు పంట పొలాలకు నీటి సమస్య ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్ళారా వెంటనే స్పందించి నిధులను మంజూరు చేసి కెనాల్ పూడిక తీత పనులను పూర్తి చేయించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో ఆరగుండాల చెక్ డ్యామ్ నుండి చిత్రవేణి గూడెం మెయిన్ కెనాల్ పూడిక తీయించుటకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మరియు మంత్రివర్యులు లక్ష ్మణ్ కుమార్ చిత్రవేణి గూడెం ,



తాళ్ల ధర్మారం గ్రామాల సర్పంచ్‌లు, ఉపస ర్పంచ్‌లు వార్డు మెం బర్లు, రైతులు గ్రామ ప్రజల తరు పున వారికి ప్ర త్యేక ధన్యవాదములు తెలి పారు. ఈ కార్యక్ర మంలో చిత్రవేని గూడెం సర్పంచ్ చిక్రం మారుతి ఉప సర్పంచ్ కుడుమేత గంగారం వార్డ్ మెంబర్లు కొమురం గణేష్ నాగేష్ సీడం చిన్ను తాళ్ల ధర్మారం సర్పంచ్ వల్ల వినోద లక్ష ్మణ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని సందర్శించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బి.ఎస్.సి విభాగ విద్యార్థినులు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా గురువారం రోజున పొలాసలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా సుమారు 35 మంది విద్యార్థినులు పరిశోధనా కేంద్రంలోని వివిధ విభాగాలను, ప్రయోగాత్మక సాగు క్షేత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటనలో పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు విద్యార్థినులకు నూతన వంగడాల సృష్టి, తెగుళ్ల నివారణా పద్ధతులు భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్ర పాఠ్యాంశాలకు వ్యవసాయ రంగానికి ఉన్న సంబంధాన్ని విద్యార్థినులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాటనీ, జూవాలజీ, కెమిస్ట్రీ విభాగాల అధ్యాపకులు విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు. విద్యార్థినుల జిజ్ఞాసను, అధ్యాపకుల చొరవను కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న అత్యాధునిక పరిశోధనలను విద్యార్థినులు స్వయంగా తెలుసుకోవడం వారి భవిష్యత్తుకు ఉపయోగకరమని, విద్యార్థినులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా, ఇలాంటి పరిశోధనా సంస్థలను సందర్శించడం వల్ల వారిలో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సుజాత, జి. నీరజ, డాక్టర్ వాసవి పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపసర్పంచుల సంఘంలో జూలపల్లికి అగ్రతాంబూలం

**–ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొప్పుల మహేష్**

జూలపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల సంఘంలో కీలక మార్పు చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలానికి చెందిన కొప్పుల మహేష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఉపసర్పంచుల సంఘం చైతన్యానికి, అభివృద్ధికి వ్యక్తిగత వివాదాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారు సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల జూలపల్లి మండల, పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు కొప్పుల మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట ఉపసర్పంచ్ ఆవుల శ్రీనివాస్, తేలుకుంట ఉపసర్పంచ్ దావు సంపత్ రెడ్డ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

**బీఆర్ఎస్ లో చేరిన 80 మంది.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే, కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలో ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో సుమారు 80 మంది గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా..వారికి ఎమ్మెల్యే సంజయ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.వారిలో పట్టణానికి చెందిన బీజేపీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తోట ప్రసాద్ సుమలత తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించ్నిదని పేర్కొన్నారు.కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న



సమయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చెందిందో, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రస్తుత తెలంగాణ పరిస్థితిని అప్పటి తెలంగాణతో పోల్చి వివరిస్తూ,రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీనే సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలు,ప్రజలను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## అనుమానస్పద వ్యక్తుల కదలికలు సమాచారం అందించాలి

**సిఐ అనిల్ కుమార్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి సర్కిల్ పరిధిలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనిస్తే, అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ గురువారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని కళానగర్ ఎస్సారెస్పీ కెనాల్ పక్కన గల దోబీఘాట్ సమీపంలో, ఫిల్టర్ బెడ్ వద్ద ఈనెల 20న పట్టణానికి చెందిన వన్నెల గంగు,ఆమె కుమారుడు వన్నెల రవికుమార్‌లు లపై ఇద్దరు గుర్తుతెలియని మగ వ్యక్తులు ఒక్కసారిగా దాడి చేసి,తీవ్రంగా గాయపరిచి, గంగు మెడలో ఉన్న బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని పారి పోయిన ఘటనలో సిసి కెమెరాల ఆధారంగా నిందితులకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను పోలీసులు విడుదల చేశారు.ఈసందర్భంగా సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..నేరానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని,పైన పేర్కొన్న ఫోటోలలోని వ్యక్తుల గురించి గానీ,వారి కదలికల గురించి గానీ ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అందజేయ బడుతుందని పేర్కొన్నారు. నిందితుల సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని,వారికి పోలీస్ ఉన్నతాధికారుల నుండి ప్రత్యేక ప్రశంసా పత్రాలు కూడా అందజేస్తామని సిఐ తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు.. మహిళలు ఒంటరిగా ప్రయాణించేటప్పుడు తమ బంగారు ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, అలాగే సిఐ మెట్పల్లి8712656819,ఎస్ఐ మెట్పల్లి 8712656794 ఫోన్ లకు తెలియ చేయాలని సిఐ అనిల్ కుమార్ తెలిపారు.

## కష్టకాలంలో బాసట

**మృతుల కుటుంబాలకు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ సాయం**

**తేలుకుంటలో బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ**

**ఆపదలో అండగా నిలుస్తున్న నాంపల్లి స్వామి సర్పంచ్ సంపత్ కుమార్**



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బోట్ల భూమయ్య, మేర సత్తయ్య,కుక్కల పోచమ్మ కుటుంబాలను నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం పరామర్శించారు. ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి ఆధ్వర్యంలో ఆయా బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 25 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు.కష్టకాలంలో పేదలను ఆదుకోవడం తమ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని,భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నాంపల్లి స్వామి తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ముందుండి స్పందించడం గొప్ప విషయమన్నారు.సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,సొల్లు శ్యామ్,బొట్ల వెంకటేష్,చొప్పరి శేఖర్,వార్డు సభ్యులు గుజ్జేటి కుమార్, గుడిసెల కృష్ణ,మడ్డి నరేష్,అడ్డగుంట పరశురాములు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొని,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సుకుమార్ స్మృతిలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ కెడిసిఎ ఏర్పాట్లు

**కరీంనగర్ స్పోర్ట్స్ ,ప్రభాతవార్త:**

గతంలో రెండు తెలుగు రాష్ట్రాలను అద్భుతమైన క్రికెట్ ప్రతిభతో అలరించిన అలనాటి మేటి క్రిడాకారుడు సుకుమార్ రావు జ్ఞాపకార్థం అలుగునూర్ వెలిచాల జగపతి రావు క్రీడా మైదానంలో క్లబ్ క్రికెట్ పోటీలు ఘనంగా గురువారం ప్రారంభమయ్యాయి. కెడిసిఎ ఆధ్వర్యంలో ఉన్న 8 క్రికెట్ క్లబ్ మధ్య రౌండ్ టేబుల్ వారిగా పోటీలు జరగనున్నాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన సుకుమార్ రావు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు.. కార్పొరేషన్ ఎన్నికల తరవాత కెడిసిఎ నిర్వహణలో ఉన్న మైదానానికి నిధులు సమకూరుస్తానని తెలిపారు. క్రీడలు మానసికోల్లసానికి, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడాకారులు తమ ఉత్తమ ప్రతిభను కనబరిచి, దేశం గర్వించే విధంగా జిల్లా పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెడిసిఎ ప్రెసిడెంట్ వెలిచాల ఆగంరావు, టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మురళీధర్ రావు, వైస్ ప్రెసిడెంట్స్ మహేందర్ గౌడ్, మనోహర్ రావు, కోచ్ లు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏల్వోసీ అందించిన ఎమ్మెల్యే సంజయ్

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలం బర్తీపూర్ గ్రామానికి చెందిన కర్క శ్రవణ్ కుమార్ కు ఎల్వోసి పత్రాన్ని గురువ్నార కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందచేశారు. రూ.1,00,000/ ల విలువగల ఎల్వోసీని బాధితుడికి అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఉపాధి కల్పన కేంద్ర సర్కారు ధ్యేయం

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



ఉపాధి అవకాశాలు పెంచడం కోసమే విబి గ్రామ్ జి చట్టం 2025 ముఖ్య ఉద్దేశమని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీ కరివేద మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రంలోవికసిత్ భారత్ మండల కన్వీనర్ బొల్లం రామ్ సాగర్ ఆధ్వర్యంలోగురువారం కార్యశాల నిర్వహించారు.కేంద్రం తెచ్చిన చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని మహిపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,కోకన్వీనర్ కరికే నవీన్ కుమార్,రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు బత్తిని సాయి,గౌడ్ దేశెట్టి శ్రీనివాస్,రొండ్ల మధుసూదన్,కొలనూరు ముత్తవ్వ,అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి,మండల నాయకులు ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,యాద సంపత్,గజగోని శంకర్రావు,ఒగ్గు కనకయ్య,బూతు అధ్యక్షులు పలుమారి రవి,తుమ్మనపల్లి కమలాకర్ రావు,పయ్యావుల బాలయ్య,కోమటిరెడ్డి శ్రీనివాస్,అంతగిరి అనిల్ ,ఒరెమ్ భార్గవ్,కూనవేని అనిల్ పాల్గొన్నారు.

## జంతు సంరక్షణకు జంతు గణన

**అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** జంతు సంరక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో జంతు గణన చెపట్టడం జరిగిందని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ అన్నారు.భారతదేశంలో నే అతి పెద్ద జంతు గణన కార్యక్రమం జరుగుత్నుడగా..గురువారం మెటుపల్లి రేంజ్ పరిధిలో జంతు గణన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈనెల 20నుండి 25వరకు నిర్వహించడం జరుగుత్ను దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదట శాఖహర జంతువుల గణన జరిగిందని,రెండవ భాగంగా మాంసాహార జంతువుల గణన నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.జంతు గణనలో భాగంగా అటవీశాఖ సిబ్బంది ప్రతి బీట్ ఏరియా మొత్తం ఉదయం 6గంటల నుండి అడవిలోకి వెళ్లి జంతు గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,మెటుపల్లి రేంజ్ పరిధిలోని వర్షకొండ, సతక్కపల్లి,బండలింగాపూర్,రంగరావుపేట,వేములకుర్తి,ఇబ్రహీంపట్నం,మొగిలిపేట మొదలగు అటవీ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుత్నుదని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎఫ్ బి వో లు ప్రదీప్,మధు,సత్తర్,బేస్ క్యాంపు సిబ్బంది గణేష్,నవీన్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్ పర్సన్ గా నియామకమైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్మిక, భూగర్భ గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనం తరం మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్ పర్సన్ గా డాక్టర్ కవ్వంపల్లి నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు



## పేదలకు కొండంత అండ సీఎం సహాయనిధి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్,చింతల పల్లెలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు,పొన్నం లక్ష్మణ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు,పొన్నం లక్ష్మణ్,వార్డు మెంబర్లు హర్షిత కరుణాకర్,రోజా సుధాకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

-ఉప సర్పంచ్ భాను.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్లపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చన్న గారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పుట్ట భాను మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందని పేర్కొన్నారు.పేదవాళ్లు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేయించుకునే వీలును సీఎం రేవంత్ రెడ్డి కల్పించారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చన్న గారి శ్రీనివాస్,ఉప సర్పంచ్ పుట్ట భాను,పెద్దమనిషి దేవుని నరసయ్య,మల్యాల లచ్చయ్య,కర్రోల్ల బాలయ్య,జల్ల ప్రభాకర్,కర్రెల నరేష్,కర్రెల శ్రీనివాస్, మరికంటి నారాయణ,భామనగారి చిన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని గొల్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోవిద్యార్థిని, విద్యార్థులకు గురువారం ఉచితంగా ఏకరూప దుస్తులతో పాటు,షూ, బుక్కులు అందించారు.గొల్లపల్లె,వెంకట్రావు పల్లె సర్పంచులు నవీన్,లక్ష్మి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి సతీష్, ఇరు గ్రామాల ఉప సర్పంచ్ లు ఓరుపుల లక్ష్మన్,అనగోని అవినాష్,వార్డు సభ్యులు పత్రీ అంజయ్య,ముద్దాల అజయ్,మంద అనిల్,మంద రాజు, ఓరుపుల చంద్రయ్య, ఎద్దు భూమయ్య, చిగుర్ల అనిల్ రడం విజయ్,ఓరుపుల వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల పరిశీలన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల కేంద్రములో నిర్మాణములోఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను గ్రామ సర్పంచ్ రాజు గురువారం పరిశీలించారు.నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిపై లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని,నిర్ణీత గడువు లోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు రమేష్,అనిల్,స్వామి, బాబు,రాజు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పక్కన చెట్ల తొలగింపు


ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని సోమారంపేటకు వెళ్లే రహదారికి ఇరు పక్కల ఉన్న చెట్ల వల్ల బస్సులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉండడముతో గురువారం జెసిబి సాయముతో తొలగించారు.బస్సు డ్రైవర్ల ఫిర్యాదు మేరకు గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భారతమ్మ లక్ష్మారెడ్డి,ఉప సర్పంచ్ గైని శ్రీనివాస్ దగ్గరుండి వాహనాలకు ఆటంకం లేకుండా పూర్తి చేయించారు.

## ఆయా గ్రామాల్లో ఉపాధి పనుల ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రముతో పాటు వల్లంపట్ల గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను సర్పంచులు మామిడి రాజు,నేరెళ్ల విజయ్ లు ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూలీలు పనుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. కూలీలకు సరైన వసతులు కల్పించాలని గ్రామ శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు,నాగరాజు శర్మ,వంశీ,వార్డు సభ్యులు,కార్యదర్శి తిరుపతి,క్షేత్ర స్థాయి సిబ్బంది,కూలీలు ఉన్నారు.

## కుంటలు పరిరక్షించాలని తహసీల్దార్‌కు వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వంతడుపుల గ్రామ శివారులోఉన్న 4 కుంటలను పరిరక్షించాలని స్థానిక తహసీల్దార్ ఫారూక్ కు ముదిరాజ్ సంఘ సభ్యులు గురువారం వినతిపత్రం అందించారు.అమ్మ కుంట,చాకలివానికుంట,జాల కుంట,బిజుగ కుంటల పరిధిలోఉన్న సర్వే నంబర్ల ప్రకారం కొలతలు చేయించి హద్దులు చూపాలని కోరారు.అన్యాక్రాంత మోతున్న కుంటలను కాపాడాలని పేర్కొన్నారు.చేపల పెంపకముతో పాటు జీవనోపాదికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారిని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు ప్రారంభం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆటల, పోటీలను సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## శ్రీ చైతన్య పాఠశాల ఎస్ఎస్సి విద్యార్థులకు వావ్ అవార్డు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఐటీసీ వావ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్ రన్నర్ ఆఫ్ గా ఎస్ఎస్సి బ్యాచ్ 2025-26విద్యార్థులకు అవార్డును మున్సిపల్ కమి షనర్ ఖాదర్ పాషా చేతుల మీదుగా గురువారం అందజేశారు . హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన వావ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శ్రీ చైతన్య స్కూల్, సిరిసిల్ల బ్రాంచ్ !!ఎస్ఎస్ సి విభాగంలో నిర్వహించిన ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్ 2025-26లో రన్నర్‌అప్‌గా నిలిచాడని ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ వావ్ మేనేజర్ ప్రశాంత్,

## కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థికి ఐటీసీ వావ్ అవార్డు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



హైదరాబాదులో ఐటీసీ ఆధ్వర్యంలో ఈనెల 21న వావ్ అవార్డు ప్రధాన కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణంలోని కృష్ణని టాలెంట్ స్కూల్ విద్యార్థి పల్లె రేశాంత్ ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ కాంపిటీషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఐటీసీ వావ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఖాదర్ భాషా చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థి రిషాంత్ ని అభినందించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వాణి గారు, ఏఈ స్వామి, ఐటిసి వావ్ మేనేజర్ ప్రశాంత్ , శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూమికోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



నాకు న్యాయం కావాలి అంటూ తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ వ్యక్తి నిరసన చేపట్టాడు. తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తమ భూమిని కబ్జా చేసి చంపుతామంటూ బెదిరిస్తున్నారని తాసిల్దార్ కార్యాలయం ఎదుట వేములవాడకు చెందిన కొండబత్తిని సత్యం ఆరోపించారు.లక్ష్మీపూర్ గ్రామ సబ్ స్టేషన్ ఆవరణలో తమకు చెందిన 1170 ఉ సర్వే నెంబర్‌లో మూడు ఎకరాల భూమి ఉందని పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా 1170 ఉ సర్వే నెంబర్ లో ఉన్న భూమిని లక్ష్మీపూర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు కబ్జా చేసి ఇబ్బంది పెడుతున్నారని, ల్యాండ్ లోకి వస్తే చంపుతామంటూ బెదిరిస్తున్నారని,బాధితుడు కొండబత్తిని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.పది సంవత్సరాల నుండి తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతున్న న్యాయం జరగడం లేదని,ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వాళ్లను ఇటీవల అరెస్టు చేశారని,వీరిని ఎందుకు అరెస్టు చేయడం లేదో అర్థం కావడం లేదు అని తాసిల్దార్ కార్యాలయం ముందు కొండబత్తిని సత్యం బాధను వ్యక్తపరిచారు.ఇక నైనా అధికారులు స్పందించి తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు కొండ బత్తిని సత్యం వేడుకున్నారు.

# బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి,ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల యజమానులకు ఇంటి నెంబర్ పత్రాలను, లబ్ధిదారులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అధికారులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి నెంబర్ రానివారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సరస్వతి దేవిని ప్రార్థించాలి

### -దుర్గ భాయ్ దేశముఖ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

విద్యార్థులు రోజు సరస్వతి దేవిని ప్రార్థించాలని,పిల్లల సంతోషంగా ఉండడమే సరస్వతికి చాలా ఇష్టమని, అందుకే చదువుల తల్లి వద్ద పిల్లలు మొదటగా అక్షరాభ్యాసం చేస్తారని దుర్గభాయ్ దేశముఖ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని అన్నారు.జగిత్యాలకు చెందిన ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజనివసంత పంచమిని పురస్కరించుకొని చిన్న పిల్లలకు నోట్ బుక్కులు, పెన్నులు, డ్రాయింగ్ బుక్కులు, కలర్ పెన్సిల్లు అందజేశారు.ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినంను చిన్నారులు పవిత్రంగా భావిస్తారాని పేర్కొ న్నారు.గత కొన్నేళ్లగా పేదల కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. చిన్నారుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తన లక్ష్యమని రజని తెలిపారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రజనీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలు ఎక్కల్దేవి శోభా, సలహాధారులు టీవీ అశోక్ కుమార్, బివి సుబ్బలక్ష్మి, కో ఆర్డినేటర్ నరేష్ యాదవ్, కో కన్వీనర్ ఎన్నం కిషన్ రెడ్డి, కార్యదర్శి ఎక్కల్ దేవి లహరి, లక్ష్మి హరిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రథ సప్తమి సూర్య జయంతి వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



మాఘమాసం శుక్లపక్షం చవితి ఉ.గం. 5.15 ని.ల కు సుప్రభాత సేవ మరియు ధృవమూర్తులకు అభిషేకములు. ఉ.గం. 1015 ని ల కు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షా బంధనం, పంచగవ్య ప్రాశనం, పల్లకి సేవా, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, ప్రెసిడెంట్ ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్షి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, ధర్మకర్తలు వొడ్నాల లత, భారతాల గీత, తిరుపతి, అర్చకులు ప్రణయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 190 పూర్తిగా అమలు చేయాలి

### -సియస్ రామకృష్ణరావును కోరిన తపస్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జీవో 25తో లింక్ చేయకుండా 317 జీవో బాధితు ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగేలా జీవో 190ని పూర్తిగా అమలు చేయాలని సియస్ రామకృష్ణరావు ను కోరినారు.317 జీవో బాధిత ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగేలా ఇచ్చిన జీవో 190 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వొద్నాల రాజశేఖర్, తెల్కలపల్లి పెంటయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ హన్మంత్ రావులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గారిని కల్సి ప్రాతినిధ్యం సమర్పించారు. జీవో 25 తో ముడిపెట్టకుండా ఆ జీవో ను ప్రత్యేకంగా అమలు చేయాలి. 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు తాత్కాలిక ఉపశమనం కోసం ప్రభుత్వం చేసిన 190 జీవో ను వెంటనే అమలు పరచాలని కోరారు.స్థానికతను కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం సానుకూల నిర్ణయం త్వరగా తీసుకోవాలని కోరారు

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

### -అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జగిత్యాల జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ లోన గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలనుద్దేశించి చేసే ప్రగతి సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా అందజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి, ఆర్ డి ఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు రామాజీపేట దుబాయ్ వారథి సంఘం సభ్యులు విద్యార్థుల క్రీడల కొరకు గురువారంరోజు ఆర్థిక చేయూతని పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. సందర్భంగాదుబాయ్ వారథి సంఘం సభ్యుడు వట్టిమల్ల శ్రీనివాస్(దుబాయ్ శ్రీను) మాట్లాడుతూ చిన్న వయసు నుండే విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆటలు ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్తాయని,ఆటలు విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు క్రీడా స్ఫూర్తిని కలిగిస్తాయని,మంచి క్రీడాకారులుగా తయారవుతారని తెలిపారు.దుబాయ్ వారధి సంఘంతో పాటు మనగ్రామంలో మన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మన వంతు చేయూతను అందించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్,మాజీ సర్పంచ్ వాసరి రవి, సూర విజయ్ మరియు దుబాయి వారధి సంఘం సభ్యులు వట్టిమల్ల శ్రీనివాస్ (దుబాయ్ శ్రీను),బట్టునరసయ్య, బేతి వంశీ రెడ్డి , గ్రామ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



ఈ నెల 16 నుండి 18 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా సింగరాయకొండలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని శిరవేణి ఇందుప్రియ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని పిల్లి అనుదీప్తి తమ క్రీడా నైపుణ్యంతో పాఠశాలకు పేరు తెచ్చారు.ఈ సందర్భంగా గురువారం రోజున పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరితా దేవి, వైస్ ప్రిన్సిపల్ నాగేష్,పి.డిలు అజీమ్,వీనిత్,ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## సర్ప్రైజ్ పార్టీ ఆన్ బేబీ ఫోటో స్టూడియోను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో సర్ప్రైజ్ పార్టీ ఆన్ బేబీ ఫోటో స్టూడియోను గురువారం జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ స్టూడియో లోచిన్నారుల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన థీమ్‌లు,ఆధునిక ఫోటోగ్రఫీ పరికరాలు అందుబాటులో ఉన్నాయి.నవజాత శిశువుల ఫోటో షూట్,బర్త్‌డే వేడుకలు,మెటర్నిటీ షూట్స్ వివిధ రకాల ఈవెంట్లకు సంబంధించిన ఫోటోగ్రఫీ సేవలు ఇక్కడ లభించనున్నాయి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు

### ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, ఆర్టీసీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని రవాణా, పోలీస్, రోడ్లు భవనాలు, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, రోడ్లు భవనాలు, రవాణా అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలపై, ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ కరీంనగర్ జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా ఆరు అడుగుల మేర చదును చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక సైన్ బోర్డులు, లైటింగ్ తదితర ఏర్పాట్లు అవసరం ఉన్నాయని, తాము సూచించిన ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను, అక్కడ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన విధంగా నగరంలో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సోలార్ లింకింగ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ మాట్లాడుతూ జాతీయ రహదారి 563లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం, ఆర్టీసీ డిఎం సునంద, ఏసీపీ వెంకటస్వామి, అధికారులు పాల్గొన్నారు.




## అభివృద్దే ఎజెండాగా ప్రజల్లోకి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవర్త:*

రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్దే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయగణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియా ప్రకటన విడుదల చేశారు. స్మార్ట్ సిటీ, అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతోపాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతోనే కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో అభివృద్దే మా విధానం... హిందుత్వమే మా నినాదం పేరుతో ప్రజల వద్దకు వెళ్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నాయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు, మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకురావడంతోపాటు, సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి లో మెగా హెల్త్ క్యాంపు సక్సెస్

### భారీగా తరలి వచ్చిన మండల ప్రజలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ఆదేశాల మేరకు చిగురుమామిడి మండల కేంద్రంలో గురువారం రోజున నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు ప్రజల నుండి అపూర్వమైన భారిస్పందనను అందుకుంది. ప్రజారోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 700 మంది ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఉదయం నుంచే హెల్త్ క్యాంపు వద్ద సందడి నెలకొని, వైద్య సేవలు పొందేందుకు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు రోగులకు సమగ్రంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగిన సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఆరోగ్య మెలకువలపై తగిన అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సాధారణ వైద్యంతో పాటు కంటి, గైనకాలజీ, పిల్లల వైద్యం, ఎముకల వైద్యం, చర్మ వ్యాధులు తదితర విభాగాల్లో ప్రత్యేక సేవలు అందించడం విశేషం. పేద, మధ్యతరగతి ప్రజలకు ఖరీదైన వైద్య సేవలు ఉచితంగా లభించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధి చెందిన రాష్ట్రానికి పునాదని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూ, ఇలాంటి మెగా హెల్త్ క్యాంపులను గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, జిల్లా, మండల వైద్యాధికారులు, స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని, మాజీ జడ్పీటీసీ గీకురు రవిందర్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మార్క రాజ్ కుమార్, సర్పంచ్ లు అల్లేపు సంపత్, అలువాల శంకర్, కాటం సంపత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు, వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. ప్రజల నుంచి లభించిన భారిస్పందనే ఈ మెగా హెల్త్ క్యాంపు విజయానికి నిదర్శనంగా నిలిచింది.



# కరీంనగర్ వార్త

## జాతరకు పటిష్ట బందోబస్తు

### క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్.

### బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణపై కీలక ఆదేశాలు.సీపీ గౌష్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :*

నగరంలోని రేకుర్తిలో (జనవరి 28 నుండి 31 వరకు) అత్యంత వైభవంగా జరగనున్న సమ్మక్కసారక్క జాతరను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. జాతర జరిగే ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను పర్యవేక్షి ంచి అధికారులకు దిశానిర్దేశం



చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత కల్పించాలని అ ది. కా ం ు ల న ం ఆదేశించారు. అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర ప్రాంగణంలో నిరంతర నిఘా కోసం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు అవసరమైన సహాయం అందించాలన్నారు. జాతర సమయంలో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించి, రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు. భక్తుల దర్శనం సజావుగా సాగేలా ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సీపీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ , ఇతర పోలీసు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తుసీపీ గౌష్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

నగరంలోని స్థానిక మార్కెట్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీ లక్షి ్మ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు సీపీ గౌస్ ఆలం తెలిపారు. గురువారం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బందోబస్తు ఏర్పాట్లను సిపి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను నిశితంగా పర్యవేక్షి ంచారు. జనవరి 23 నుండి 29వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ అధికారులతో మాట్లాడుతూ... దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల వద్ద పటిష్టమైన బారికే డింగ్ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. శ్రీవారి కళ్యాణం జరిగే మండపం వద్ద తోపులాట జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రసాద వితరణ కేంద్రాల వద్ద క్రమశిక్షణతో కూడిన బందోబస్తు నిర్వహించాలన్నారు. మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. పర్యవేక్షణకు విచ్చేసిన సీపీకి ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, తిరుమల్, ఖరీముల్లాఖాన్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ బిగ్‌షాక్..

## కేంద్ర మంత్రి బండి సమక్షంలో బిజెపిలో చేరిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో కొద్ది రోజులలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలలో హుజురాబాద్ ఎస్సి మహిళ రిజర్వేషన్‌కాగా, జమ్మికుంట ఎస్సి జనరల్ రిజర్వేషన్ కావడం వల్ల ఇక్కడ పలు రాజకీయ పార్టీల నేతల భవితవ్యాలు ఒక్కసారిగా తలకిందులయ్యాయి. దీనితో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నేతలు తమ అనుమాయులను తమకు అనుకూలంగా వ్యవహరించేవారిని మున్సిపల్ పీఠాలు ఎక్కించడానికి జిల్లాలో ఎక్కడలేని విధంగా రాజకీయ పార్టీల నేతలు పావులు కదుపుతుండడంతో జమ్మికుంట మున్సిపాలిటీలో రాజకీయాలు ఒక్కసారిగా మరింత వేడెక్కి, మొన్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఒక ప్రముఖ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా, రాజకీయాలలో ఎత్తులకు,పైఎత్తులు వేయడానికి అదే సామాజిక వర్గానికి చెందిన నిన్న, మొన్నటి వరకు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ పర్సన్‌గా కొనసాగిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కనుమల్ల విజయ ఆమె భర్త కనుమల్ల గణపతిలు వారి అనుచరులతో కలిసి గురువారం కరీంనగర్ పట్టణంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు వేయడం దండుగా అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలలో అభివృద్ధి కోసం నయాపైస ఇవ్వలేదన్నారు. రేపు జరగబోయే కార్పోరేషన్ మున్సిపాలిటీల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి, అత్యధిక స్థానాలలో గెలిపించాలని ఆయన కోరారు. దీనితో జమ్మికుంటలో ఒక్కసారిగా మున్సిపల్ రాజకీయాలు చలిగాలులను సైతం వేడిగాలులుగా మార్చేసాయి. మాజీ చైర్‌పర్సన్ బిజెపిలో చేరడంతో మరో బిజెపి సీనియర్ నేత, మాజీ మున్సిపల్ అధ్యక్షునికి బ్రేక్‌లు వేసినట్లు పట్టణంలో రాజకీయ విశ్లేషకులు గుసగుసలాడుతున్నారు. 10-15సంవత్సరాల క్రితం జమ్మికుంట నగరపంచాయితీగా ఉన్న కాలంలో కనుమల్ల విజయ బిజెపి పార్టీ కౌన్సిలర్‌గా గతంలో ఒక్కసారి గెలిచింది. తిరిగి అనాడు సొంతగూటికి వెళ్లిపోయింది. ఇప్పుడు విజయ రెండోవసారి కౌన్సిలర్‌గా పోటీ చేయడం ఇల్లందకుంట జెడ్పిటిసి సభ్యురాలిగా గెలుపొంది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా నాడు అధికారం చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో గడిచిన ఐద సంవత్సరాల కాలంలో పలు రాజకీయ పార్టీలలో చేరికలు, కూడికలు పదవులే పరమావదిగా జంప్ జలానీలు జెండాలు మార్చిన నిన్న మొన్నటి వరకు కనుమల్ల విజయ బిఆర్ఎస్ పార్టీలో కొనసాగింది. ఇప్పుడు రాజకీయ రిజర్వేషన్లు తారుమారు కావడంతో రాజకీయాలలో ఆరితేరిన నాయకులు వ్యూప, ప్రతివ్యూహాలతో ముందుకుసాగుతున్నారు. ఆ దశలోనే బిఆర్ఎస్ నుండి బిజెపికి పోవడంతో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలినట్లయింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మేయర్ డి శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్, జమ్మికుంట పట్టణ నాయకులు ఆకుల రాజేందర్, కొలకాని రాజు, రాజేష్ ఠాకూర్, పుప్పాల రఘులతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి వందమంది కార్యకర్తలతో..

## ఎమ్మెల్యే కౌశిక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ రాము

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రాజకీయ పార్టీల నేతల చేరికలు, కూడికలతో నిత్యం రెండు పట్టణాలలో హోరెత్తుతున్నాయి. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదోవ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి రామూర్తి తన ముఖ్య వందమంది అనుచరులతో గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుని సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే పథకాలతో హామీలు ఇచ్చి, మోసం చేసి అధికారంలోకి వచ్చిందని రెండు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీలకు ఒక్క రూపాయి నిధి కూడా రాలేదని, మున్సిపాలిటీలలో సమస్యలు పేరుకుపోయాయని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న కార్పోరేషన్ మున్సిపాలిటీల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని, రాబోయే కాలంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీయేనని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికలలో ఐదు మండలాల పరిధిలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ పంచాయితీలను కట్టబెట్టారని వారు ఋణం తీర్చుకుంటానని రేపు జరగబోయే హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ రాము మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి కృషిచేస్తుందని తాను ఆశించానని, ఏ ఒక్క అభివృద్ధి పని జరగడంలేదని, అభివృద్ధి జరగాలంటే గ్రామంలోని గల్లీ నుండి మున్సిపాలిటీ వరకు ఏ అభివృద్ధి జరగాలన్న బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధిలో తెలంగాణ ముందుకు సాగుతుందని రాము స్పష్టం చేసారు. జమ్మికుంట మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగురవేసి తీరుతామని రాము ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి కొమురయ్య, పొనగంటి ప్రభాకర్, బొనగిరి రాజేందర్, పొనగంటి నిఖిల్, పొనగంటి సురేష్, ఆకుల నారాయణ, ఆర్యన్ కౌశిక్, పొనగంటి శ్రీధర్, యేబూషి సంపత్, సతీష్, నీరటి సతీష్‌లతో పాటు వందలాది మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



## క్రీడలు.. క్రమశిక్షణతో పాటు..

### శారీర దారుడ్యాన్ని సమకూరుస్తుంది.. సర్పంచ్ కస్తూరి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయితీ చెల్పూర్‌లో గురువారం క్లస్టర్ లెవల్ గ్రామీణ క్రీడల పోటీలను గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ప్రారంభించారు. చెల్పూర్, రాంపూర్, రాజపల్లి, శాలపల్లి-ఇందిరానగర్ గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ క్రీడలలో పాల్గొనగా, వారిని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అధ్యక్షత వహించగా, ఈ సందర్భంగా సర్పంచ్ కస్తూరి మాట్లాడుతూ విద్యార్తి దశ నుండి విద్యార్థులు చదువుతో పాటు చక్కటి క్రమశిక్షణ అంతకుమించి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ నిత్యం మనస్సుకు నచ్చిన క్రీడలతో కొంత సమయం గడపడం రన్నింగ్ లాంటి కార్యక్రమాలు చేయడం వల్ల శారిరక దారుడ్యం పెరుగుతుందని, దానితో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ కస్తూరి అన్నారు. చదువు ఎప్పుడు ఇష్టపడి చదవాలని, క్రీడల పట్ల మక్కువ చూపి జోనల్, జిల్లా, అంతర్‌జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొని తల్లిదండ్రులకు గ్రామానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె విద్యార్థులను కోరారు. క్రీడల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. క్రీడల వల్ల అనేక ప్రాంతాల తోటి క్రీడకారుల భాష, వారి ఆహార విదానం, వారు అనుసరించే పద్దతులతోపాటు సత్సంబందాలు పెరుగుతాయని ఆమె గుర్తు చేసారు. క్రీడల వల్లనే నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ఆమె తెలిపారు. చిన్ననాటి నుండి మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని మత్తుపదార్థాలకు గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుకునే దశలోనే మంచి అలవాట్లు నేర్చుకోవాలని ఆమె సూచించారు. ప్రతి పౌరుడు కన్నతల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి, దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె సూచించారు. చెల్పూర్ గ్రామం అంటేనే గడిచిన 60సంవత్సరాల కాలంలో దేశంలోని అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగాలతో పాటు ఒక్క చెల్పూర్ గ్రామం నుండి 35మంది వ్యాయామ ఉపాధ్యాయులు, వందలాది మంది ఉపాధ్యాయులు ఈ గ్రామం నుండి సేవలు అందించారని వారిని ఆదర్శంగా తీసుకుని మనమందరం మరింత ముందుకు అడుగులు వేద్దామని సర్పంచ్ వంతడుపుల కస్తూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి జయేందర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, పంచాయితీ వార్డు సభ్యులు పంజాల జ్యోతి, యండి రహీం, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పలు గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.







## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. కమలాపూర్ మండలం ఉప్పల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి నమోదు, ల్యాబొరేటరీ, ఇన్ పేషంట్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంత మంది వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారని, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబొరేటరీ లో ఏయే పరీక్షలను నిర్వహిస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు, గర్భిణీలకు అందించే వైద్య సేవలు, కుక్క కాటుకు సంబంధించిన కేసుల రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏయే టెస్టులను నిర్వహిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెస్టులు తక్కువగా ఉండటంపై కలెక్టర్ ఆరా తీశారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో టెస్టులు చేయలేకపోయామని, ఇటీవలనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెక్నీషియన్ ను కేటాయించడంతో అవసరమైన వారికి టెస్టులను చేస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ కలెక్టర్ కు వివరించారు. అక్కడికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఇన్సులిన్ అవసరం మేరకు ఇవ్వాలని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్సులిన్ కొరత లేదని, షుగర్ పేషెంట్లకు సరిపోను ఇన్సులిన్ ఇస్తున్నట్లు డాక్టర్ పద్మశ్రీ తెలియజేశారు. ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే రోగులకు అవసరమైన మేరకు టెస్టులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులు ఈ తనిఖీలో పాల్గొన్నారు.



# గోలివాడ సమ్మక్క జాతరకు మహర్దశ

### రూ. 1.20 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

గోదావరిఖని ,ప్రభాతవార్త;

భక్తుల ఆరాధ్య దైవాలైన గోలివాడ సమ్మక్కసారలమ్మ జాతర ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. అంతర్గాం మండలంలోని గోలివాడలో రూ. 1.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురువారం ఆయన అధికారికంగా ప్రారంభించారు. శివాలయంలో ప్రత్యేక పూజలుఅభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముందు, గోదావరి నది ఒడ్డున నూతనంగా పునర్ నిర్మించిన శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అభిషేకాలు చేశారు. భక్తులకు సకల సౌకర్యాలుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేశామని తెలిపారు. జాతర



పరిసరాలను భక్తులను ఆకట్టుకునేలా సుందరంగా మార్చామని వెల్లడించారు. ముగిసిన పనుల ప్రారంభోత్సవంఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు మరియు మహిళా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జాతర విజయవంతం కావాలని, ప్రభుత్వ యంత్రాంగం భక్తులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## జరిమానా తప్పించుకునేందుకు కాదు

### ప్రాణాలను రక్షించుకునేందుకు హెల్మెట్ ధరించాలి

### -పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జరిమానా తప్పించుకునేందుకు కాదు... ప్రాణాలను రక్షించుకునేందుకు హెల్మెట్ ధరించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతపై పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో వెంకటేశ్వర షాపింగ్ మాల్‌లో యాజమాన్యం, సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు బయటకు అవసరాల నిమిత్తం, ఉద్యోగ రీత్యా వచ్చినప్పుడు రోడ్డు దాటే సమయంలో ప్రతి ఒక్కరూ ఎడమ కుడి వైపు జాగ్రత్తగా చూసుకొని మాత్రమే రోడ్ క్రాస్ చేయాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా



హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రతి ఒక్కరి వెనుక కుటుంబం ఉంటుందని, మన సురక్షిత ప్రయాణమే వారి భవిష్యత్తుకు భరోసా అని తెలిపారు. అలాగే వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండటం ఎంతో అవసరం, ప్రమాద సమయంలో అది ఆర్థిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

## ప్రజలంతా ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

### -ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:



ప్రజలంతా ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని పలువురు అన్నారు. మార్కండేయ జయంతిని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండలం రొంపి కుంట పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమాన్‌పూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రొంపికుంట పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, వార్డు సభ్యులు కొండి అనిల్ కుమార్, కవిత కుందారపు శ్రావణ్, మాజీ ఎంపీటీసీ చొప్పరి గట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ కొండి శంకర్, మాజీ వార్డు సభ్యులు పడాల సరోజన మల్లేష్, తోట బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాండ్ల రాజయ్య, కుందారపు శంకరయ్య, మాటేటి దామోదర్, కొండి రాజయ్య, కొండి నారాయణ, వడ్లకొండ నరసయ్య, గుమ్మడి అనిల్, పులిపాక బొంద్యాలు, గజ్జల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి

### ప్రవాస భారతీయుడు యాక్సియోస్ ఇంటర్నేషనల్ టెక్నాలజీ సంస్థ సీఈవోగావడ్డేపల్లి గంగాధర్ విజ్ఞప్తి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, జగిత్యాల వాసి వడ్డేపల్లి గంగాధర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచీకరణ కాలంలో ఉద్యోగాల కోసం గ్రామాల నుంచి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి అనివార్యంగా మారిందని, ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే తాను ముందుకొచ్చినట్లు ఆయన తెలిపారు. గత 30 ఏళ్లుగా అమెరికాలో నివసిస్తున్న వడ్డేపల్లి గంగాధర్ యాక్సియోస్ ఇంటర్నేషనల్ టెక్నాలజీ సంస్థకు సీఈవోగా వ్యవహరిస్తూ ఇండియా, అమెరికా, కెనడాల్లో కంపెనీలు స్థాపించి వందల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న విజయవంతమైన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు.

## శాంతియుతంగా జాతర జరుపుకోవాలి

### -పెద్దపెల్లి డీసీపీ రామ్ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్-ప్రభాతవార్త:



మీర్జాంపేట సమ్మక్క సారలమ్మ జాతరను శాంతియుతంగా జరుపుకోవాలని పెద్దపెల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. సందర్భంగా గురువారం మండలంలోని మీర్జంపేట్ గ్రామాల్లో ఈ నెల 28 29 30 న నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర పనులను ఏసిపి గజ్జి కృష్ణతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలకు కొబ్బరికాయ లు కొట్టిన అనంతరం సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, జాతరను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని జాతర కమిటీ సభ్యులకు సూచించారు. ఎలాంటి సంఘటనలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అన్నారు . కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలి. వాహనాలు నడిపేవారు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగుజాగ్రత్తలుతీసుకోవాలన్నారు. సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో రైతుల ప్రజలు సుభిక్షంగా ఉండాలని డిసిపి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపి గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై సులువ వెంకటేష్, సర్పంచ్ పోశాల శైలజ సదానందం, జాతర అభివృద్ధి కమిటీ చైర్మన్ గూడెపు జనార్దన్ రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ ఉయ్యాలసాగర్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఒకరికి జైలు, ముగ్గురికి జరిమానా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** డ్రంక్ అండ్



డ్రైవ్‌లో ఒకరికి జైలు, ముగ్గరికి జరిమానా పడింది. రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 5 గురు పట్టుబడ్డారు. వీరిని గురువారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచారు. ఇందులో 4గురికి రూ.2వేల చొప్పున మొత్తం రూ.8వేల జరిమానా విధించారు. ఒక వ్యక్తి రెండవ సారి పట్టుబడగా అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర రావు తెలిపారు.

# పెద్దపల్లి వార్త



## మందుబాబులచే ట్రాఫిక్ విధులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్, చందపల్లికి చెందిన పర్శ తిరుపతి, చిన్న కల్వలకు చెందిన మెరుగు సతీష్, ఖిలవనపర్తికి చెందిన తలారి రాహుల్ పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరు పరచగా పెద్దపల్లి న్యాయమూర్తి మంజూల రూ.500 చొప్పున జరిమానా విధించడంతో పాటు, 2 రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ సులో విచారణ ఎదుర్కొన్న ఈ మందుబాబులచే తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు గురువారం కమాన్, బస్టాండ్ దలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తింపజేశారు.

## రక్షణ కవచ కిట్లు పంపిణి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



గౌడ కార్మికుల ప్రమాదాల నుండి రక్షించుకోవడానికి కాటమయ్య కిట్టు రక్షకవచం పనిచేస్తుందని మండల మాజీ అధ్యక్షుడు గోపగోని సారయ్య గౌడ్ గారు అన్నారుగీత కార్మికులకు సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని అన్నారు గీత కార్మికుడు చెట్టు ఎక్కే క్రమంలో చెట్టుపై నుండి పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అలా రోడ్డున పడకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్టు పనిచేస్తుందన్నారుఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, ఏఎంసి చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ అరెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై పోలీసుల అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని లక్ష్మీనగర్, కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారస్తులు, ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌పై ఎస్ఐ మనోహర్ గురువారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడవకూడదని, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించ కూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చొప్పదండి అభివృద్ధి కుంటుపడింది

**హడావుడి తప్ప అభివృద్ధి శూన్యం**

**కమిషన్ల కోసం హడావుడిగా పనులు**

**చొప్పదండి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా**

**అభివృద్ధి ప్రదాత మేడిపల్లి సత్యం డిసిసి**

**వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి కుంటుపడిందని కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లోపట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చొప్పదండి పట్టణం అన్ని రంగాలలో వెనకబాటుకు గురైందని మేజర్ గ్రామ పంచాయతీ నుండి గత పాలకులు మున్సిపాలిటీగా మార్చిన అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో చొప్పదండి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న ఏకైక మున్సిపాలిటి చొప్పదండి పట్టణాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి మాటల వరకే పరిమితం చేసిన నాయకులు మళ్ళీ ఎన్నికల ముందు హడావుడి చేయడం చూస్తుంటే వాళ్ల దీనస్థితికి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రితో పాటు సెంట్రల్ లైటింగ్ పనులకు అప్పటి నాయకులు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిధుల విడుదల విషయంలో శ్రద్ధ చూపెట్టలేదని, కానీ కమీషన్ల కోసం ఆదరా బాదరగా పనులు ప్రారంభించి ఇప్పుడు ఆయనే నిరసన ర్యాలీ చేయడం చూస్తుంటే ఆయనకి పట్టణంపై ఆయనకున్న అవగాహన ఏపాటిదో కనిపిస్తుందన్నారు. చొప్పదండి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే క్రమంలో సెంట్రల్ లైటింగ్, ఆసుపత్రి పనులలో వేగం పెంచి 90 శాతం పూర్తి చేసుకోవడమే కాకుండా తొందరలోనే పూర్తి చేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గట్టి పట్టుదలతో ఉన్నారన్నారు. ప్రతి వార్డ్ లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, కుల సంఘాల భవనాలకు నిధులు అందించిన ఘనత సత్యం గారికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి పట్టణానికి 110 ఇందిరమ్మ ఇండ్లు, స్థలం లేని 168 మంది నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, 3500 రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ తదితర పనులను ఓర్వలేక, గత పది సంవత్సరాల్లో ఎక్కడా సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకోని మీకు ఇప్పుడు ప్రజల వద్దకు వచ్చి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చొప్పదండి పట్టణంలోని 14వ వార్డ్ లలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, అధికార ప్రతినిధి కొట్టే అశోక్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ ముద్దసాని రంగన్న గుంటి స్వరూప గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ గన్ను శ్రీనివాసరెడ్డి లింగాల ఆనంద్ మండల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## ఆర్న కొండలో క్లస్టర్ స్థాయి సీఎం కప్ పోటీలు

చొప్పదండి ప్రభాత వార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మూడు గ్రామాలు ఆర్నకొండ, చిట్యాలపల్లి, మంగళపల్లి ల క్లస్టర్ స్థాయి సీఎం కప్2 ఆటల పోటీలు కోకో ,కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారుగా 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సన్నాహక సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షి తుల శ్రీనివాస్ అధ్యక్షునిగా, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మి ౼ భూమయ్య పాల్గొని క్రీడాకారులనులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు క్రీడలు శారీరక ,మానసిక ఆనందాన్ని ఇస్తాయని, భావోద్వేగాలను అదుపులో ఉంచుకొని స్నేహపూర్వకంగా గెలుపు ఓటములను స్వీకరించాలని కోరారు., క్రమశిక్షణ అలవాటు అవుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ జక్కుల అనిల్, వార్డు మెంబర్ మల్లేశం, ఆర్నకొండ గ్రామ పంచాయితీ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ టీం తనిఖీలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలో కస్తూర్బా పాఠశాలను గురువారం స్టేట్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ టీం ఆకస్మికంగా తనిఖీ చేసింది, ఈ సందర్భంగా చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, వచన్ కుమార్, అపర్ణ, ప్రేమలత, అగర్వాల్ సభ్యుల బృందం పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రత, కిచెన్, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి సమస్యలు తెలుసుకున్నారు, ఈ సందర్భంగా చైల్డ్ రైట్స్ అందించే సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, టెన్త్ ఇంటర్ తర్వాత విద్యార్థుల యొక్క గోల్స్ నెరవేర్చుకునేలా ఉత్తమ మార్కులు సాధించి ప్రయోజకులు కావాలని సూచించారు, అంతేకాకుండా బాలల రక్షణ హక్కుల రక్షణ, ఫోక్సో యాక్ట్ , చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ ను ఆపద సమయంలో వినియోగించుకునేందుకుగాను విద్యార్థులకు వివరించారు, కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరియల్ ఆఫీసర్ మహేష్, మల్యాల ఎంఈఓ జయసింహారావు, తహసిల్దారు వసంత ,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ హరీష్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి పాల్గొన్నారు

## నేడు మల్యాల కాలేజీలో పేరెంట్స్‌తో లెక్చరర్ల ముఖాముఖి

**ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ**

మల్యాల/ ప్రభాతవార్త




మల్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 23 శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మోతె శివరామకృష్ణ తెలిపారు. కళాశాలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.. రానున్న 33 రోజుల్లో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంపై తల్లిదండ్రులతో చర్చించనున్నమన్నారు. కళాశాలలో విద్యార్థుల చదువుతో పాటు, ఇంటివద్ద విద్యార్థుల చదువు పై తల్లిదండ్రులు ఏ విధంగా శ్రద్ధ తీసుకోవాలన్న అంశంపై పేరెంట్స్ తో లెక్చరర్లు ముఖాముఖి చర్చ జరుగుతుందన్నారు. ఇప్పటికే తల్లిదండ్రులకు విద్యార్థుల ద్వారా ఆహ్వాన పత్రికలను అందచేయడం జరిగిందన్నారు.. కళాశాలలో డిజిటల్ బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ డిజిటల్ బోర్డుల ద్వారా ఆన్లైన్, ఆఫ్ లైన్ విద్యాబోధన జరుగుతుందని ఆయన తెలియజేశారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 24, శనివారం రోజున పర్యావరణ విద్య పై వార్షిక పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు విద్యార్థులు కచ్చితంగా హాజరు కావాలని, ఆబ్సెంట్ అయిన విద్యార్థులను వార్షిక పరీక్షల్లో ఫెయిల్ గా బోర్డు ప్రకటిస్తుందని, ఈ విషయాన్ని గమనించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరెందుకుగాను, వారి తల్లిదండ్రులు కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని, రాబోయే ఇంటర్ పరీక్షలలో అధిక మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా, కళాశాల టాప్ వన్ లో గుర్తింపునకు చేపడుతున్న ఈ మహత్తర మెగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ శివరామకృష్ణ కోరారు,

## మల్యాల సహకార బ్యాంకులో బంగారంపై 15 నిమిషాల్లోనే లోన్

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని కేంద్ర సహకార బ్యాంకులో బంగారంపై రుణం పొందే వారికి కేవలం 15 నిమిషాల్లోనే రుణం అందజేస్తున్నామని మల్యాల కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్ మార్కండేయ అన్నారు, మల్యాల మండల కేంద్రం చెందిన గడుగు తిరుపతి అనే రైతు ఇటీవల మృతి చెందగా, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన బీమా ద్వారా మంజూరైన బీమా సొమ్ము రూ ,2 లక్షల చెక్కును గురువారం బ్యాంక్ మేనేజర్ మార్కండేయ మృతుడి భార్య రమకు అందజేశారు, ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మార్కండేయ మాట్లాడుతూ, తమ బ్యాంకు పరిధిలో రైతులకు, ఖాతాదారులకు, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన బీమా పథకం తో పాటు, సురక్ష బీమా పథకాలు అమలు చేస్తున్నామన్నారు, ఆయా పథకాల వల్ల ఖాతాదారులకు ఎంతో ప్రయోజనకరమన్నారు, అంతేకాకుండా బ్యాంకులో డిపాజిట్ దారులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వడ్డీని కూడా అందజేస్తున్నామన్నారు, సీనియర్ సిటిజన్లకు 8.5 శాతం అధిక వడ్డీ అందజేస్తున్నామన్నారు, సౌభాగ్య స్కీం ద్వారా 8 శాతం వడ్డీ అందజేస్తున్నమన్నారు, బ్యాంకులో ఖాతాదారులకు సత్వర సేవలతో పాటు వివిధ భీమా పథకాలను వర్తింపజేసి డిపాజిట్ దారులకు అధిక వడ్డీలను అందజేస్తున్నందున బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు, కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చందు, బ్యాంకు సిబ్బందితోపాటు, ఫ్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు,



## కొండగట్టు పరిధిలో శాఖాహార వన్యప్రాణుల గుర్తింపు

మల్యాల /ప్రభాతవార్త

అడవి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్యప్రాణులు గణన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండగట్టు ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో మూడు రోజులపాటు శాఖాహార వన్య ప్రాణుల నమోదు నిర్వహించారు, ఈ సందర్భంగా కొండగట్టు సెక్షన్ పరిధిలోని తిరుమలాపూర్ అటవీ ప్రాంతంలో కొండెగొర్ర ,నెమలి, కుందేలు, మనుబోతు, జింక లు సంచరిస్తున్నట్లు వాటి ఆన వాళ్ల ద్వారా ప్రత్యేక యాప్ లో నమోదు చేసినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి మోనిక తెలిపారు, అంతేకాకుండా అటవీ ప్రాంతంలో వివిధ రకాల మొక్కలను వాటి లెక్కలను కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు, కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారి ప్రవీణ్ కుమార్ బేస్ క్యాంప్ సిబ్బంది మహేందర్ పాల్గొన్నారు.

# ప్రతీ రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు

- నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు

**వేములవాడ, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. గురువారం వేములవాడ తిప్పాపూర్‌లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, అత్యవసర విభాగం, డిఈఐసి (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)తోపాటు ఇతర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే పేషంట్ల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆడియెమెట్రిక్ మెషిన్‌ను, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, సివిల్ సర్జన్ డాక్టర్ పెంచలయ్య తదితరులున్నారు.

# బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం

భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి

**ప్రభాత వార్త, వేములవాడ రూరల్:**



బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంతో గత మూడు సంవత్సరాలుగా భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ముద్రించిన భారత రాజ్యాంగం ముఖ్య అంశాల పుస్తకాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించడం అభినందనీయమని అన్నారు. దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని, అందులో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలను తెలుసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బహుజనసేన ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక ఆయుధమని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా బహుజనులు, అణగారిన వర్గాలు రాజ్యాంగాన్ని చదివి తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడబడినప్పుడే దేశ ప్రజాస్వామ్యం బలపడుతుందని, అందుకే ఇంటింటికీ రాజ్యాంగం చేరేలా బహుజనసేన నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్, బొడ్డు మహేందర్, సుంకరి శ్రీకాంత్ తదితరులు

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-మర్రిగడ్డలో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ

**చందుర్తి ప్రభాతవార్త:**



ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని గురువారం రైతు వేదికలో అర్హులైన 60 మంది లబ్ధిదారులకు 18 లక్షల 71 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళల కు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు, వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందన్నారు, పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు..పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు, త్వరోలోనే సాగు నీటిని విడుదల చేస్తామన్నారు, రెండు రోజుల్లో మోటార్లు ప్రారంభం కానున్నాయని త్వరలోనే రైతులకు ఎల్లంపల్లి నీటిని విడుదల చేస్తామని తెలిపారు..సనుగుల పరిధిలో కాల్వలకు రీడిజైన్ చేస్తామని ఎర్ర చెరవు పటేల్ చెరువుకు అనుసంధానం చేస్తామని తెలిపారు..మన ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులను లింక్ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి పంటలు సాగు చేసేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని అన్నారు..రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర రాజధాని వెలుపల కేబినెట్ సమావేశం సమ్మక్క సారలమ్మ చెంత నిర్వహించడం జరిగిందని అందులో కొన్ని అంశాలలో మన ప్రాంతంలోని చందుర్తి మోత్కూరావు పేట అంశం ప్రస్తావనకు వచ్చిందని ఆ రోడ్డుకు త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సర్పంచులు దూది మనిషా శ్రీనివాసరెడ్డి, బొజ్జ మల్లేశం, పులి సత్యం గౌడ్, మోకానపల్లి దేవరాజు, చిలుక బాబు, బొడిగె లావణ్య అనిల్, అవారి రమేష్ అన్ని గ్రామాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

చందుర్తి ఎస్సై రమేష్

**చందుర్తి ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురు వారం రోడ్డు ప్రమాదాలపై యువకులకు చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు డిజిపి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇందులో గ్రామ సర్పంచ్ లను భాగస్వాములు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సర్పంచులు దూది మనిషా శ్రీనివాసరెడ్డి, మోకినపల్లి దేవరాజు, పులి సత్యం గౌడ్, చిలకబాబు, బుడిగే లావణ్య అనిల్, నాయకులు న్యాత నవీన్, చంటిదాసు, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# గ్రామ పంచాయితీ పాలకవర్గానికి సన్మానం

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యెలిగేటి శ్రీలత, ఉపాధ్యాయ బృంధం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన పాలకవర్గ సభ్యులు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు, గ్రామంలో పిల్లలందరని ప్రభుత్వ పాఠశాలకు చేర్పించే విధంగా చొరవ చూపించాలన్నారు, సర్పంచ్ షహనాజ్ షమీర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలాల ఉంటుందన్నారు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరబండ సాయి ఉపాధ్యాయులు ఎడ్ల కిషన్, వెంకటేశ్వర్లు, రవి పంచాయతీ కార్యదర్శి మారుతి, వార్డు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.1.92కోట్లు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం శ్రీ భీమేశ్వరాలయం 12 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి 92లక్షల 95వేల 709 రూపాయలు వచ్చిందని ఈఓ ఎల్.రమాదేవి తెలిపారు. భీమేశ్వరాలయ 12 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు గురువారం జరిగింది. ఆలయ సిబ్బందితోపాటు శివ రామకృష్ణ భజన మండలి వారు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. నగదు రూపంలో రూ.1కోటి 92లక్షల 95వేల 709 వచ్చిందని, మిశ్రమల బంగారం 69 గ్రాములు, మిశ్రమ వెండి 5కిలోల 500 గ్రాములు వచ్చిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఎసి కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు తల్లిదండ్రుల సమావేశం



**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చందుర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, విద్యార్థుల విద్యా అభ్యున్నతి కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలన్నారు, కళాశాలలో విద్యార్థుల ప్రగతి, నడవడిక తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు, గతంలో కళాశాలలో చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులచే అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, కళాశాల అభివృద్ధి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా తలారి స్వప్న సాగర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా అందుగులపల్లి గ్రామ ఉప సర్పంచ్ తలారి స్వప్న సాగర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు వారి ఎన్నికను రాష్ట్ర అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ పేర్కొన్నారు. జిల్లాలోని ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికై ముందుండాలని రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జిల్లా ఉప సర్పంచ్‌లకు తలారి స్వప్న సాగర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి చివరి నాటికి ప్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని రూరల్ ప్రభాతవార్త;



పెద్దపల్లి జిల్లాలో సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్ కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలం లోని కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్ , గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ్ఎస్, 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం, మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ్ఎస్ బాలికలు, బిట్టుపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు. గుంజపడుగుజడ్పీహెచ్ఎస్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలనిఅన్నారు. గుంజపడుగు లో ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో, విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డిసీఓ ను అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. బిట్టు పల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆయన వెంట డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్, ఏడీఓ లక్షీ మ్రికాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త



## మంచినీటి పైప్ లైన్‌కు మరమ్మత్తులు చేయాలి

–ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ట్రా ఎఇకి సమస్యను విన్నవించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేటలో మంచినీటి పైప్ లైన్ డ్యామేజ్ అయ్యిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ట్రా ఎఇ కీర్తన దృష్టికి సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ తీసుకెళ్లారు. గురువారం మచ్చుపేటలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ట్రా ఎఇ సందర్శించగా, డ్యామేజ్ అయిన పైప్‌లైన్‌ను సర్పంచ్ దగ్గరుండి చూపించారు. పైప్‌లైన్ డ్యామేజ్ జరిగి ప్రజలు మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎఇకి సర్పంచ్‌కు వివరించారు. దీంతో స్పందించిన ఎఇ డ్యామేజ్ అయిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సమస్యపై ఎఇ దృష్టికి తీసుకెళ్లినందుకు గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ ఆకుశవాలి, పంచాయతీ కార్యదర్శి దిలీప్, వార్డు మెంబర్స్ బందారపు సాగర్, సంపత్, నాగరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

## పిచ్చి మొక్కలు తొలగింపు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను సర్పంచ్ రాపల్లి రాజయ్య ఆధ్వర్యంలో గురువారం తొలగించారు. పిచ్చి మొక్కలు, పొదల కారణంగా విషసర్పాలు తిరుగుతున్నాయని విద్యార్థులు సర్పంచ్‌కు విజ్ఞప్తి చేయగా, జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలు తొలగించి, చదును చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల కిషన్ రెడ్డి, గ్రామస్తులున్నారు.

## ఏర్పాట్లను పరిశీలించిన జిఎంలు

రామగిరి, ప్రభాతవార్త:



ఈనెల 26న రామగిరి మండల కేంద్రంలోని సెంటనరి కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్, ఎఎల్‌పి ఏరియా జిఎం కొలిపాక నాగేశ్వరరావులు పరిశీలించారు. నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేడుకలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లో గల జిమ్, స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్ ఇతర సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎసఓటూజిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎసఐ సతీష్ చక్రవర్తి, ఇన్‌చార్జ్ ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ కోల శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి మేఘన తదితరులున్నారు.

## పుల్లూరి రాంబాబు, పృథ్వీరాజులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన పోత్కపల్లి మాజీ సర్పంచ్ మాజీ సొసైటీ చైర్మెన్ బీజేపీ సీనియర్ నాయకులు కీ,శే,పుల్లూరి గోవింద్ యొక్క సతీమణి పుల్లూరి సుశీల ఇటీవల మరణించగా వారి స్వగృహం పోత్కపల్లి గ్రామం లో బీజేపీ సీనియర్ నాయకులు కీ. శే.పుల్లూరి నాగరాజు సోదరుడు పుల్లూరి రాంబాబు తీరిల్త్రీ పెద్దపల్లి జిల్లా నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్ లను పరామర్శించి సుశీల అమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణ రెడ్డి వారి వెంట బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉప అధ్యక్షుడు శనిగరపు రమేష్ జీలకుంట మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు రెడ్డి శంకర్ మ్యాడగోని రమేష్ సిరిసెటి వీరస్వామి సత్యనారాయణ పుల్లూరి శ్రీనివాస్ పుల్లూరి రాజు కుమార్ పుల్లూరి శ్రీనివాస్ పులి క్నొరయ్య బిక్షపతి వేణు శ్రీనివాస్ వెంకటేష్ అనిల్ తదితరులు పాల్గొనారు.

## జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడిగా జీవన్ రెడ్డి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరమ్ అధ్యక్షులు బొల్లిశెట్టి గంగారెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ బాధ్యతను తనకు అప్పగించిన ఫోరమ్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం, జగిత్యాల శాసన సభ్యులు సంజయ్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, సర్పంచుల హక్కుల పరిరక్షణ, స్థానిక సంస్థల బలోపేతం దిశగా పూర్తి బాధ్యతతో కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు గడ్డం జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరమ్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

–కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

మంథని రూరల్ ప్రభాతవార్త;



రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని కన్నాల జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు ఆయన ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని అందుకోసం ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హరిప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

**ముత్తారం, ప్రభాతవార్త:** సిఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే ముత్తారం మండలంలోని క్రీడాకారులు తమ పేర్లను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ముత్తారం ఎంఇఓ హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనుందని, ఇందులో భాగంగా అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను చేపట్టనుందని తెలిపారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ముందుగానే ఆన్‌లైన్‌లో రిజిస్టర్ కావాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా చదును చేయించిన సర్పంచ్



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని లక్కారం నుంచి మచ్చుపేట, లక్కారం నుంచి సర్వారం వెళ్లే రోడ్డు మార్గాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను సర్పంచ్ అత్తె చంద్రమోళి తొలగించారు. గురువారం బ్లేడ్ ట్రాక్టర్ సహకారంతో పిచ్చి మొక్కలను తొలగిస్తూ చదును చేయించారు. అంతేగాకుండా మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. సర్పంచ్ వెంట పంచాయతీ కార్యదర్శి దిలీప్ ఉన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

- వాహనంతో రోడ్డుపైకి వస్తే బాధ్యతగా వ్యవహరించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**వేములవాడ, ప్రభాతవార్త:**
రోడ్డు భద్రత అందరి బాధ్యతని, వాహనంతో రోడ్డుపైకి వచ్చే ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో గురువారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్ధం చేసిన బెలూన్లను, శాంతి కపోతాలను ఎగురవేశారు. రోడ్డు భద్రతకు సంబంధించిన స్టిక్కర్లను వాహనాలకు అతికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. ప్రతి వాహనదారుడు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.



మహాశివరాత్రి సందర్భంగా వేములవాడకు వచ్చే రహదారులకు మరమ్మత్తులు చేయిస్తున్నామని తెలిపారు. ఆటో డ్రైవర్లు వేములవాడకు వచ్చే యాత్రికులు, భక్తులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటి గంటలో దవాఖానా తరలించిన వారికి రహవీర్ పథకం కింద రూ.25వేల ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ హైస్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌తోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు భద్రత పాటిస్తూ ప్రమాదాల నియంత్రణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాబాయి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవిఐ వంశీధర , ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాష్ రావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ధర్మపురి వార్త



## జంతు గణన చేస్తున్న అటవీ సిబ్బంది

**వెల్గటూర్-ప్రభాతవార్త:**



వెల్గటూర్ మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్(ఏఐటీఈ)గత కొన్ని రోజులుగా ధర్మపురి క్షేత్రంలోని రాయపట్నం ,అటవీ ప్రాంతంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు, గురు వారం వెలగటూర్ మండలంలో ప్రారం భమైంది అటవీ ప్రాంతంలో శాఖాహార, మాం సాహార,జంతువుల గణనతోపాటు ఫారెస్ట్ లో వివిధ రకాల మొక్కలు గడ్డి, చెట్లు ,సూర్య రష్మీ పడే ప్రాంతాలు తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వం లెక్కలు తీస్తుంది ,ఈ మేరకు ధర్మపురి రేంజ్ పరిధిలో వెల్గటూర్ మండలంలో రాంనూర్, ముత్తునూర్ ,స్తంభంపల్లి మొక్కటూవ్ పేట ,గ్రామాలలో సెక్షన్ అధికారి అమరల్లి కప్పారావుపేట బీట్ ఆఫీసర్ కె స్రవంతి వాచర్ సత్యం ఫారెస్ట్ సిబ్బంది సర్వే సర్వేలు జరిపినట్లు ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- విద్యార్థులకు విద్యతో పాటు మంచి ఆహారాన్ని అందజేయాలి
- హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కొత్త కోట సీత దయాకర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



విద్యార్థుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయడంతో పాటు నాణ్యమైన విద్య మంచి ఆహారాన్ని అందజేయాలని హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్త కోట సీత దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్త కోట సీత దయాకర్ రెడ్డి,కమిషన్ సభ్యులు వచన కుమార్,వందన గౌడ్,మర్రిపల్లి చందన,బి. అపర్ణ, గోగుల సరిత,ప్రేమలత అగర్వాల్ గురువారం రోజున జగిత్యాల జిల్లాకు అధికారిక పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో అమలవుతున్న బాలల సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించి, పిల్లల హక్కుల పరిరక్షణ,సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమిష్టి కృషితో పిల్లల సంక్షేమాన్ని మెరుగుపరచాలని సూచించారు.పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు జిల్లాలోని పుదూరు అంగన్వాడి కేంద్రం,కొడిమ్యాల,మల్యాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు,మల్యాల,మేడిపల్లి, మోహనావుపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,జగిత్యాల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్,జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రి,లక్ష్మీపూర్ లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,మేడిపల్లి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్శనల్లో విద్యా వసతులు,మధ్యాహ్న భోజన పథకం అమలు,శుభ్రత,భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలను,ఆదేశాలు జారీ చేశారు.బాలల హక్కుల పరిరక్షణ,నాణ్యమైన విద్య అందించడం,పిల్లలకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించడమే ఈ పర్యటన యొక్క ప్రధాన ఉద్దేశ్యమని కమిషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి కే రాజ్ కుమార్ సిడిపిఓలు,జిల్లా బాలల పరిరక్షణ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శాకాహార జంతువుల గణన

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026 లో భాగంగా గత మూడు రోజులుగా ల్యాగలమర్రి బీటు పరిధిలో శాఖాహార జంతువుల యొక్క గణన చేపట్టినట్లుగా ఉప అటవీ క్షేత్ర అధికారి గిరయ్య తెలిపిరు. నేటి నుండి మూడు రోజుల పాటు మాంసాహార జంతువుల యొక్క గణన చేపట్ట నున్నట్లు తెలిపినారు.చేపట్టి నటువంటి గణన ప్రక్రియను ఉన్నతాధికారులు గూగుల్ మీట్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఈ సర్వే పకడ్బందీగా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది రాజేందర్ ,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## శివుడి శాపంతో బ్రహ్మ దేవుడికి ఆలయాలు, పూజలు లేవు

- శివపురాణ ప్రవచనంలో బ్రహ్మశ్రీ భాస్కర శర్మ అభిభాష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** దేవతలందరికి ఆలయాలున్నాయి కానీ బ్రహ్మదేవుడికి మాత్రం శివుడి శాపం వల్ల ఆలయాలు ఎక్కడ లేవని, అంతేకాకుండా పూజలు సైతం బ్రహ్మ నోచుకోలేదని భాగవత సప్తాహ ప్రవచనకర్త, బ్రాహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం గురువారం 3 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా భాస్కర శర్మ ప్రసంగిస్తూ... శివుడు భోళా శంకరుడని, శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని చెబుతూ, శివుడు అభిషేకప్రియుడని, ఏ విధంగా పూజించిన కరుణిస్తాడని తెలిపారు. మాఘమాసం యజ్ఞ స్వరూపమని, మంగళకరమైనదని





వివరించారు.మానవునిలో ఒక్క సత్వ గుణమే ఉంటే సరిపోదని, తమో,రజో,గుణాలు కూడా, ఉండాలని భాస్కర శర్మ వివరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు. అన్న ప్రసాద దాతగా హైదరాబాద్ కు చెందిన గుంటి లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, కార్యక్రమ నిర్వాహకులు నరేందుల అమర్,ఊటూరి భాస్కర్, ఊటూరి లక్ష్మీనరసింహారావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటూరి ప్రసాద్, ఊటూరి మహేష్, ఊటూరి నాగభూషణం, ఊటూరి హరీష్, ఊటూరి కళ్యాణి, జానకి, లక్ష్మి ౖ, విజయ, అపర్ణ,లక్ష్మి ౖ, శ్రీదేవి, విజయ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**ధర్మపురి, ప్రభాతవార్త:**
ధర్మపురి పట్టణంలోని మైనార్టీ పాఠశాలలో 20262027 విద్యా సంవత్సరంకు గాను నూతన అడ్మిషన్లను గురువారం. ప్రారంభించారు .5వ తరగతిలో ప్రవేశం కోసం ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ లాంచింగ్ కార్యక్ర మాన్ని ఇనిస్టిట్యూషన్ స్థాయిలో వాక్ బోర్డు ప్రొటెక్షన్ కమిటీ మెంబర్ షబ్బీర్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రఫీయొద్దీన్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ధర్మపురి, ప్రభాతవార్త:**
ధర్మపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ లోని రేకుర్తి ఆస్పత్రి వైద్యులు భాస్కర్ మడేకర్, ఆస్పత్రి వైస్ చైర్మన్ చిదర సురేష్‌ల సహకారంతో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో 120 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.వీరిలో 46 మందికి మోతె బిందువు సమస్య ఉన్నట్టు గుర్తించి,శస్త్ర చికిత్స కోసం ఉచిత వాహనాన్ని ఏర్పాటు చేసి ఆస్పత్రికి తరలించారు.ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించిన అనంతరం శనివారం వారిని తిరిగి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల కోసం వచ్చిన రోగులకు పులిహోర పాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు మామిడాల రవీందర్,పిన్న శ్రీనివాస్, డా.ఇందారపు రామకృష్ణ, సర్గారావు,పవ్పుల శ్రీనివాస్,రాపర్తి నరసయ్య, అప్పాల లింగన్న,మనోహర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



## నైనీ కోల్‌బ్లాక్ వివాదంపై కేంద్ర విచారణ

- తెలంగాణకు రానున్న కేంద్ర బృందం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
నైనీ కోల్‌బ్లాక్ టెండర్ల రద్దుపై చెలరేగిన వివాదానికి తెరదించేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టేందుకు కేంద్ర బొగ్గు శాఖకు చెందిన ప్రత్యేక బృందం తెలంగాణకు రానుంది.విచారణ బృందంలో ఇద్దరు సీనియర్ కేంద్ర బొగ్గు శాఖ అధికారులు ఉండనున్నారు. టెండర్లు ఎందుకు రద్దయ్యాయి..? ఆ నిర్ణయానికి దారితీసిన పరిస్థితులు ఏంటి..? అన్న అంశాలపై కేంద్ర బృందం సమగ్రంగా విచారణ చేపట్టనుంది.కీలక అధికారులు విచారణలో కేంద్ర బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా,డైరెక్టర్ (టెక్నికల్) మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు.ఈ బృందం సింగరేణి అధికారులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులను కలిసి వివరాలు సేకరించనుంది. టెండర్ల ప్రక్రియ, నిబంధనలు, రద్దు ఉత్తర్వులు, సాంకేతిక అంశాలపై ఫైల్స్‌ను పరిశీలించనుంది.రాజకీయ వేడిమి మధ్య విచారణనైనీ కోల్‌బ్లాక్ టెండర్ల రద్దు అంశం ఇటీవలి కాలంలో రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు-ప్రత్యారోపణలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర విచారణకు ప్రాధాన్యం ఏర్పడింది.కేంద్ర బృందం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ విచారణతో వివాదానికి స్పష్టత వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# సిట్ విచారణ కార్తీక దీపం సీరియల్‌గా సాగుతూనే ఉంటుంది

- సింగరేణి బొగ్గు గనుల కుంభకోణం వదిలి పెట్టాం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం
- సిరిసిల్లలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు

సిరిసిల్ల బ్యూరో, జనవరి **22**, ప్రభాతవార్త ః

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ అంటే సిట్... స్టాండ్ అంటే



స్టాండంటూ... ఈ విచారణ కార్తీక దీపం సీరియల్ లాగా సాగుతూనే ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు ఎద్దేవా చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల, కరీంగనర్ కార్పోరేషన్‌లతో పాటుఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని తెలిపారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మంచి పలితాలు సాదించిందని కెసిఆర్ ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను రద్దు చేయాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టకుండ ఉండడం కోసం జిల్లాల రద్దు అంశం ముందు పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజల సౌకర్యం కోసం జిల్లాలను కెసిఆర్ ఏర్పాటు చేశారని తండాలను గ్రామ పంచాయితీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి సిట్ విచారణను టివి సీరియల్‌గా కొనసాగిస్తున్నారని కొన్ని రోజులు కాళేశ్వరం, ఈ పార్ములా, పోన్ ట్యాపింగ్ అంటూ డ్రామాలు తప్ప సాదించింది ఏమీ లేదని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపిలు కలిసి డ్రామాలు చేస్తున్నాయని బొగ్గు కుంభకోణంలో రేవంత్ రెడ్డి బామ్మర్థిని భయట పెడితేనే మాపై సిట్ విచారణ అంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన రాదని అసమర్దుడని ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే తెలివి లేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని దీని నుంచి తప్పించుకోవాలంటే ఏం చేయాలి..? ఏదో ఒక రూపంలో అటెన్షన్ డైవర్షన్ గేమ్స్ ఆడాలి అందులో బాగంగానే కొన్ని రోజులుగా విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారని ఆరోపించారు. సిట్ వేయాల్సింది మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు గుండాలను తీసుకుని పోయి భూములు కబ్జా చేస్తుండు వారి మీద సిట్ వేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి డైరెక్ట్‌గా బొగ్గు కుంభకోణాలు చేస్తున్నాడని ఆదారాలతో చూపెడితే వారిపై సిట్ ఉండదని ఎలాంటి విచారణ లేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడితే ఆశ్చర్యం అనిపించిందిని రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే కేంద్రం సిబిఐ విచారణకు ఆధేశిస్తుందని పట్టపగలే దోపిడి చేసిన దొంగ నేను దొంగతనం చేసినాను అని ఎవరైనా చెబుతారా తాము ఆదారాలతో సహ చూపెడితే కాదు దొంగనే పిర్యాదు చేయాలని చెప్పడం అసహ్యంగా ఉందని తెలిపారు. అమత్ స్కాంలో అర్హత లేకపోయిన కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్‌లో సిఎం రేవంత్ బామ్మర్ది కాంట్రాక్ట్ దక్కించుకున్నారో తాము ఆదారాలతో సహ డిల్లీకి వెల్లి సిట్ విచారణ జరిపించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కోరిన ఎందుకు స్పందించడం లేదని కెటిఆర్ ప్రశ్నించారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని విచారణకు హాజరువుతామని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొంటూ 50 లక్షల రూపాయలతో ఓ సన్నాసి దొరికిండని మా ప్రభుత్వాన్ని కూల్చాలనే కుట్ర చేస్తే పోలీసులు పోన్లు విన్నారెమో నాకేం తేలియదని కెటిఆర్ పెర్కోన్నారు. కోమటిరెడ్డి వెకంటరెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డిల పోన్లు ట్యాప్ అవుతున్నాయని చెప్పి జర్నలిస్టులకు చెప్తె దానిమీద వార్తలు రాస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం ఖండించలేదన్నారు. రాష్ట డిజిపి, ఇంటెలిజెన్స్ ఐజిని ప్రమాణం చేసి రాష్ట్రంలో పోన్లు ప్రస్తుతం ట్యాప్ చేయట్లేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. గతంలో ఇంటెలిజెన్సీ ఐజిగా పని చేసి ప్రస్తుతం డిజిపిగా ఉన్న శివదర్ రెడ్డిని విచారణకు పిలిచారా? ఆయనకు తెలుస్తుందని ఎవరు ట్యాప్ చేశారో అనే విషయం అన్నారు. సిఎం దావోస్ పోయాడని ఆక్కడ నుంచి హర్వర్డ్ పోయి పది రోజులు టైం పాస్ చేయాలనే ఒక రోజు హరీష్‌రావు, మరో రోజు కెటిఆర్‌ను పిలవండని ఆదేశాలిచ్చారని ఆరోపించారు. విచారణపై ఎవరైనా మంత్రులు ఇప్పటి వరకు అపీషియల్‌గా మాట్లాడలేదని ఇవన్నీ లీకులు తప్ప అయిందట అదిగో పులి ఇదిగో తోక అన్న చందంలాగా తయారైందని విమర్శించారు. శుక్రవారం జరిగే విచారణకు బరాబర్ పోతానని సిట్ అధికారులను నా పోన్ ఇవాల ట్యాప్ అవుతుందో లేదో చెప్పండని అడుగుతానని చెప్పారు. హోం సెక్రటరీ ఎవరు ఉన్నారు గతంలో..మొన్నటి దాకా డిజిపిగా ఉన్న జితేందర్, రవి గుప్తాలు విచారణకు వెళ్లారా మరి ఏం జరుగుతుందని ఈ రాష్ట్రంలో అని ప్రశ్నించారు. రాజకీయ వేధింపులు, రాజకీయ హరాస్మెంట్ తప్ప ఈ విచారణలో ఏముందని ఏమైనా ఉంటే ఈపాటికే రేవంత్ రెడ్డి నానా యాగీ చేసేవారని కెటిఆర్ పెర్కోన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశ:లో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల వేటలో పడ్డ ఆశావాహులు..!

- వరుసలు కలుపుతూ ఆప్యాయతల తో పలకరింపులు
- ఈసారైనా ఓటెయ్యండి అంటూ వేడుకుంటున్నారు

మంథని ప్రభాతవార్త;



మున్సిపల్ ఎన్నికలకు నేడో రేపు నగారా మ్రోగనున్న క్రమంలో పోటీ చేసే ఆశావహులు తమ ఓటరు దేవుళ్ళను వరుసలు కలుపుతూ ఓటు కోసం వేడుకుంటున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓటు వేయకుండా ఓడించినను తాను బాధపడటం లేదని ఈసారి జరిగే ఎన్నికల్లో ఓటు తప్పకుండా తనకే వేయాలని ఓటర్ మహాదేవులను పోటీచేసి ఆశావహులు ప్రాధేయ పడుతున్నారు. మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారిగా రిజర్వేషన్ల సైతం ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో ఆశావహులు వారికి అనుకూలంగా ఉన్నా వార్డుల లో ఇప్పటి నుండే ప్రచారం ప్రారంభించారు. పోటీ చేసే ఆశావహులు వార్డు పరిధిలోని ఓటర్లను అన్న, తమ్ముడు ,మామ, అల్లుడు, బాబాయ్ ,బిడ్డ ,తల్లి కొడుకా అంటూ వరుసలు కలుపుతూ ప్రచారాలు చేస్తున్నారు. ఈసారి తనను గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటూ అన్ని పనులు చేసి పెడతానని తనకి ఒకసారి అవకాశం ఇవ్వండి అంటూ ఇప్పటి నుండే వారు ప్రాధేయ పడుతున్నారు. ఇంకా నోటిఫికేషన్ రాకముందే వార్డుల్లో పోటాపోటీగా పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు ప్రచారాన్ని తమదైన శైలిలో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా వార్డు పరిధిలోని ఓటర్లు వివిధ ప్రాంతాల్లో ఉన్నవారికి ఇప్పటినుండి ఫోన్ల ద్వారా సమాచారాన్ని అందిస్తూ తాము ఎన్నికల బరిలో ఉంటున్నామని మీరు తమకే ఓటు వేయాలని అందుకుగాను మీరూ ఓటు వేయడానికి మంథని కి రావడానికి వాహన సౌకర్యం లేదా బస్ చార్జీలు అందిస్తామని తమకే ఓటేస్తానని మాట ఇవ్వాలని వారు ఓటర్లను వేడుకుంటున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇంకా ఖరారు కాకపోయినా తప్పకుండా టికెట్ వస్తుందని భరోసాగా ఉన్న వారు తమ ప్రచారాన్ని వార్డుల్లో నిర్వహించుకుంటున్నారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయదల్చున్నారు తాము స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నామని తమకు వార్డు పరిధిలోని ఓటర్లు అండగా ఉండాలంటూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం ముమ్మరం చేసుకుంటున్నారు. ఏది ఏమైనా నోటిఫికేషన్ వెలువడక ముందే వార్డు ల వారీగా ప్రచారాలు చేసుకుంటున్నారు. ఇక నోటిఫికేసన్ వచ్చిన తర్వాత మరింత వాడి వేడిగా ప్రచారం సాగ నుంది.

## మేయర్ పీఠం లక్ష్యంగా కాంగ్రెస్ దూకుడు

నిశ్శబ్దమే అస్త్రంగా.. కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

వార్డు వారీ సర్వేలు.. గెలుపు గణితం సిద్ధం

బుజ్జగింపుల రాజకీయాలు.. ప్రత్యర్థుల గూటికి గండి

ప్రత్యర్థి పార్టీకి కోవర్టు ఆపరేషన్?

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

రామగుండం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. బహిరంగ ప్రకటనలు, హడావుడి సమావేశాలకంటే భిన్నంగా.. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈసారి నిశ్శబ్ద వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. బయటకు పెద్దగా కనిపించకపోయినా, లోపల మాత్రం లెక్కలేసుకుంటూ, గట్టి ప్రణాళికతో అడుగులు వేస్తోందన్న అభిప్రాయం బలపడుతోంది.

### వ్యూహాత్మక నడక.. కాంగ్రెస్ ప్రత్యేకత

ఇప్పటివరకు రామగుండం రాజకీయాల్లో కాంగ్రెస్‌ను స్పందనాత్మక పార్టీగా మాత్రమే చూశారు. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్నా, పార్టీ పెద్దగా హడావుడి చేయడం లేదు. అధికారంలో ఉన్న పార్టీగా ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో మైదానంలో ఉండడం, అదే సమయంలో కార్పొరేషన్ ఎన్నికల కోసం అంతర్గతంగా వ్యూహాలు సిద్ధం చేయడం కాంగ్రెస్ ప్రత్యేకతగా మారింది.

### సర్వే ఒకవైపు.. బుజ్జగింపులు మరోవైపు

కాంగ్రెస్ ప్రధానంగా రెండు అస్త్రాలతో ముందుకెళ్తోంది. ఒకవైపు వార్డు వారీగా సర్వేలు నిర్వహిస్తూ గెలుపు అవకాశాలను అంచనా వేస్తోంది. ఏ డివిజన్‌లో ఎవరు బలంగా ఉన్నారు? ఏ సామాజిక వర్గం ప్రభావం ఎక్కు? ప్రజల్లో ప్రభుత్వంపై భావన ఎలా ఉంది? అన్న అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు రాజకీయంగా కీలకమైన నేతలు, అసంతృప్త వర్గాలను బుజ్జగించే కార్యక్రమం మౌనంగా సాగుతోంది. ఇతర పార్టీల్లో టికెట్ల కోసం ఎదురుచూస్తున్న నేతలపై కాంగ్రెస్ దృష్టి పెట్టిందన్న చర్చ కూడా ఉంది.

### అధికార వర్గాల మోన సహకారం?

రామగుండం కార్పొరేషన్ పరిధిలో అధికార వర్గాలు కూడా గుట్టు చప్పుడు లేకుండా పనిచేస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు.. ఇవన్నీ ఎన్నికల ముందు ప్రజల్లో అనుకూల వాతావరణం సృష్టించేందుకు ఉపయోగపడుతున్నాయన్న రాజకీయ విశ్లేషణ వినిపిస్తోంది. ఇది ప్రత్యక్ష రాజకీయ ప్రచారం కాకపోయినా, కాంగ్రెస్‌కు మైలేజ్ ఇచ్చే అంశంగా మారుతుందన్న అంచనాలు ఉన్నాయి.

### బిఆర్ఎస్ గందరగోళమే కాంగ్రెస్‌కు ప్లస్?

మరోవైపు ప్రధాన ప్రత్యర్థి బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న అంతర్గత వర్గపోరులు కాంగ్రెస్‌కు పరోక్ష లాభంగా మారుతున్నాయి. టికెట్ల పంపకంపై గందరగోళం, నేతల మధ్య అసమ్మతి, మేయర్ అభ్యర్థిపై స్పష్టత లేకపోవడం.. ఇవన్నీ కాంగ్రెస్ వ్యూహకర్తలు గమనిస్తున్న అంశాలే. ప్రత్యర్థి బలహీనతే మన బలం" అన్న సూత్రాన్ని కాంగ్రెస్ ఈసారి పూర్తిగా అమలు చేస్తోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

### కొడితే దిమ్మ తిరగాల్సిందేనా?

కాంగ్రెస్ వ్యూహం ఒక్కసారిగా బయటపడితే, రాజకీయ ప్రత్యర్థులకు



షాక్ ఇవ్వొచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు ఒకే దెబ్బతో దూసుకెళ్లేలా ప్రణాళిక రూపొందుతోందని, చివరి దశలో గట్టి దెబ్బ కొట్టాలన్నది కాంగ్రెస్ ఆలోచనగా కనిపిస్తోంది. అందుకే ఇప్పటివరకు మోనం.. చివర్లో మోత అన్న వ్యూహం అమలు చేస్తుందన్న చర్చ జోరుగా సాగుతోంది.

### మేయర్ పీఠం కాంగ్రెస్దేనా?

ఈ ప్రశ్నకే ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యం పెరిగింది. వర్గాల కలహాల్లో చిక్కుకున్న బిఆర్ఎస్, వ్యూహాత్మక నడకతో ముందుకెళ్తున్న కాంగ్రెస్.. ఈ రెండు పరిస్థితులు చూస్తే మేయర్ పీఠంపై కాంగ్రెస్ ఆశలు బలపడుతున్నాయి. అయితే రాజకీయాల్లో చివరి నిమిషం వరకు ఏదైనా జరగొచ్చు. గెలుపు గమ్యం చేరాలంటే కాంగ్రెస్ తన మోన వ్యూహాన్ని ఎంత సమర్థంగా అమలు చేస్తుందన్నదే కీలకం. మొత్తానికి..రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గుట్టు చప్పుడు లేకుండా వేసిన అడుగులు చివరకు మేయర్ పీఠానికి దారి తీస్తాయా? లేక ప్రత్యర్థులు చివరి దశలో ఆట తిప్పుతారా? అన్నది రాబోయే రోజుల్లో తేలాల్సిందే. కానీ ఒక్కటి మాత్రం స్పష్టం..రామగుండం రాజకీయాల్లో ఈసారి పోరు నిశ్శబ్దంగానే, కానీ తీవ్రంగా సాగుతోంది.